


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 248 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు బుధవారం 13 మే 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :248 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE WED 13 MAY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## తెలంగాణలో కొండెక్కిన కోడి.. భారీగా పెరిగిన చికెన్ ధరలు

- వడగాడ్పుల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న పౌల్ట్రీ రంగం
- పది రోజుల్లోనే కిలోకు రూ.100 వరకు పెరిగిన ధర
- ప్రస్తుతం స్కిన్‌లెస్ చికెన్ కిలో రూ.350 నుంచి రూ.370



2లో

## తెలంగాణలో కొండెక్కిన కోడి.. భారీగా పెరిగిన చికెన్ ధరలు


- వడగాడ్పుల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న పౌల్ట్రీ రంగం
- పది రోజుల్లోనే కిలోకు రూ.100 వరకు పెరిగిన ధర
- ప్రస్తుతం స్కిన్‌లెస్ చికెన్ కిలో రూ.350 నుంచి రూ.370



పెన్ పవర్ డెస్క్:తెలంగాణలో మాంసం ప్రియులకు చికెన్ ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. గత పది రోజులుగా రాష్ట్రవ్యా ప్తంగా ఎండల

మిగతా 2లో

## అస్సాం సీఎంగా రెండోసారి హిమంత బిశ్వ శర్మ.. ఘనంగా ప్రమాణ స్వీకారం



- అస్సాం ముఖ్యమంత్రిగా రెండోసారి ప్రమాణం చేసిన హిమంత బిశ్వ శర్మ
- హాజరైన ప్రధాని మోదీ, అమిత్ షా, కేంద్ర మంత్రులు
- శర్మతో పాటు మరో ఐదుగురు మంత్రులుగా ప్రమాణ స్వీకారం
- వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బీజేపీ-ఎన్డీయే కూటమి

మిగతా 2లో

## వైసీపీ నేత నిత్యానందరెడ్డికి 14 రోజుల రిమాండ్

- పెద్ద దస్తగిరి హత్యకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిత్యానందరెడ్డి
- కోర్టులో హాజరుపరిచిన పోలీసులు
- రిమాండ్ విధించడంతో కడప సెంట్రల్ జైలుకు తరలించిన పోలీసులు



మిగతా 2లో

## మే 15న పుట్టపర్తి నుంచి ఏం టేకాఫ్ అవుతుందో ఊహించగలరా?

### నారా లోకేష్ టీజర్ ట్వీట్



- పుట్టపర్తిలో రూ.లక్ష కోట్లతో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ
- మే 15న శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- ఈ ప్రాజెక్టుతో 20 వేల మందికి ఉపాధి అవకాశాలు
- పుట్టపర్తి నుంచి ఏం టేకాఫ్ అవుతుందో ఊహించగలరా అంటూ లోకేష్ ట్వీట్
- ఆధునిక యుద్ధ విమానం ఏఐ వీడియోను పంచుకున్న నారా లోకేష్

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్ట్ ఇప్పుడు ఆసక్తి రేపుతోంది. “మే 15న పుట్టపర్తి నుంచి ఏం టేకాఫ్ అవుతుందో ఊహించగలరా?” అంటూ ఆయన మంగళవారం ట్వీట్ చేశారు. దీనికి జతగా, ఓ అత్యాధునిక స్టెల్త్ యుద్ధ విమానం ఆకాశంలోకి దూసుకెళ్తున్న ఏఐ (ఏఐ) వీడియోను కూడా పంచుకున్నారు. ఈ పోస్ట్ ద్వారా పుట్టపర్తిలో రాబోతున్న భారీ ప్రాజెక్టుపై ఆయన అంచనాలను పెంచారు.శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి ప్రాంతంలో సుమారు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడితో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ ఏర్పాటు కానున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమం ఈ నెల 15వ తేదీన జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి

మిగతా 2లో



## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ..

### లొంగిపోయిన కీలక నేత

- భార్యతో పాటు లొంగిపోయిన పసునూరి నరహరి అలియాస్ సంతోష్
- నరహరిది హనుమకొండ జిల్లా సోమిడి గ్రామం
- అగ్రనేతలు గణపతి, మిసిర్ బెస్రా కోసం కొనసాగుతున్న గాలింపు

వివరాలు 2లో..



## పామిడిలో వివాహ రిసెప్షన్‌కు హాజరైన వైయస్ జగన్

### నూతన వధూవరులు లిఖిత, చైతన్యమిత్రలకు ఆశీర్వాదం

**పెన్ పవర్ డెస్క్:**వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎ. మధు సూధన్ (ఆదోని) కుమారుడు, అనంత పురం ఏడీసీసీ బ్యాంక్ మాజీ ఛైర్మన్ ఎం. వీరాం జనేయులు (వీరా) కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి, వైయస్ ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్‌మోహన్ రెడ్డి హాజరయ్యారు. పామిడిలోని

మిగతా 2లో

## అసోం సీఎం ప్రమాణ స్వీకారానికి హాజరైన చంద్రబాబు, లోకేష్...

- అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ ప్రమాణ స్వీకారానికి హాజరైన చంద్రబాబు, లోకేష్
- ఈ కార్యక్రమానికి పలువురు ఎన్డీఏ నేతలు హాజరు
- కూటమి పాలిత రాష్ట్రాల సీఎంలతో చంద్రబాబు, లోకేష్ సంభాషణ
- కేంద్ర మంత్రులతోనూ సరదాగా ముచ్చటించిన నేతలు



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అసోంలో పర్యటించారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వారి ద్దరూ హాజరయ్యారు. ఈ వేడుకలో పాల్గొనేం దుకు దేశంలోని పలువురు ఎన్డీఏ నేతలు తరలివచ్చారు. ఈ సందర్భంగా సభా ప్రాం గణంలో చంద్రబాబు, లోకేష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హా జరైన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రం హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సిం గ్, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలు వురు కేంద్ర మంత్రులతో వారు సరదాగా ముచ్చ టించారు. ఈ కార్యక్రమం ఎన్డీఏ కూటమి నేతల మధ్య స్నేహపూర్వక భేటీకి వేదికగా మారింది. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ముఖ్య నేతలతో చం ద్రబాబు,
లోకేష్ ఆత్మీయంగా సంభాషిస్తూ కనిపించారు. ఈ పర్యటన ద్వారా జాతీయ స్థాయిలో కూటమి నేతలతో సంబంధా లను మరింత బలోపేతం చేసుకున్నట్లయింది.

## ‘హైవే మ్యాన్ ఆఫ్ ఇండియా’ను కలవడం సంతోషంగా ఉంది: నారా లోకేష్



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ గౌహతిలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అసోం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వ శర్మ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనేందుకు వెళ్లిన వీరు, గౌహతి విమానాశ్రయంలో గడ్కరీని కలిశారు. ఈ సమావేశం అనంతరం మంత్రి నారా లోకేష్

- గౌహతిలో కేంద్ర మంత్రి గడ్కరీతో చంద్రబాబు, లోకేష్ భేటీ
- అసోం సీఎం ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన నేతలు
- గడ్కరీని ‘హైవే మ్యాన్ ఆఫ్ ఇండియా’గా అభివర్ణించిన లోకేష్
- ఏపీలో జరుగుతున్న పనులను గడ్కరీ ప్రశంసించారని వెల్లడి

సోషల్ మీడియా వేదికగా తన స్పందనను పంచుకున్నారు.కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ‘హైవే మ్యాన్ ఆఫ్ ఇండియా’ అని అభివర్ణించిన లోకేష్, ఆయనను కలవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. జాతి నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనలో గడ్కరీ చూపిస్తున్న ఉత్సాహం తమందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశాన్ని వేగంగా, బలంగా నిర్మించాలన్న ఆయన తపన అమోఘమని కొనియాడారు.ఈ సందర్భంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను గడ్కరీ ప్రశంసించారని లోకేష్ వెల్లడించారు. ఏపీలో ప్రపంచ స్థాయి మౌలిక వసతులు నిర్మించేందుకు తాము చేస్తున్న కృషికి ఆయన ప్రోత్సాహం ఎంతో విలువైనదని లోకేష్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ భేటీలో చంద్రబాబు, గడ్కరీ పలు అంశాలపై చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ఈ భేటీలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు.

## నీట్ యూజీ 2026 పరీక్ష రద్దు.. మళ్లీ నిర్వహణకు ఎన్టీఏ నిర్ణయం

- ఈ నెల 3న జరిగిన నీట్ యూజీ 2026 ప్రవేశ పరీక్షను రద్దు చేసిన ఎన్టీఏ
- పరీక్ష నిర్వహణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో ఈ నిర్ణయం
- సమగ్ర విచారణ కోసం సీబీఐకి అప్పగింత
- పరీక్షను మళ్లీ నిర్వహిస్తామని, త్వరలో కొత్త తేదీలు ప్రకటిస్తామని వెల్లడి

మిగతా 2లో





## ఆయనకు న్యాయం చేయండి... ఇంకా బంగ్లాదేశ్ జైల్లోనే మగ్గుతున్నారు

- బంగ్లాదేశ్‌లో జైలులో ఉన్న ఇస్కాన్ సన్యాసిని విడుదల చేయాలన్న పవన్
- 500 రోజులుగా నిర్బంధంలో ఉన్నా బెయిల్ నిరాకరించడంపై ఆగ్రహం
- మైనారిటీ హిందువుల హక్కుల కోసం మాట్లాడటం నేరమా అని ప్రశ్న
- సెలెక్టివ్ మానవ హక్కుల కార్యకర్తల మౌనాన్ని తప్పుబట్టిన పవన్


మిగతా 2లో

## రాయదుర్గంలో ప్రభుత్వ భూముల వేలం.. ఎకరాకు కనీస ధర రూ.139 కోట్లు!

- రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో 11.38 ఎకరాల ప్రభుత్వ భూముల వేలానికి నోటిఫికేషన్
- ఎకరాకు కనీస ధర రికార్డు స్థాయిలో రూ.139 కోట్లుగా నిర్ధారణ
- రెండు ప్లాట్లుగా విభజించి మే 28, జూన్ 1 తేదీల్లో ఈ-వేలం నిర్వహణ
- గతంలో ఇదే ప్రాంతంలో గరిష్ఠంగా రూ.177 కోట్లు పలికిన ఎకరా భూమి
- ఈ వేలం హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో కొత్త బెంచ్‌మార్క్‌లు సృష్టించే అవకాశం

**పెన్ పవర్ డెస్క్:** హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో మరో సంచలనానికి రంగం సిద్ధమైంది. నగరంలోని అత్యంత కీలకమైన ఐటీ కారిడార్‌లో ఉన్న రాయదుర్గంలో విలువైన ప్రభుత్వ భూములను వేలం వేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ భూములకు ఎకరాకు కనీస ధర (అప్‌సెట్ ప్రైస్) ఏకంగా

మిగతా 2లో





## షణ్ముగం నివాసానికి విజయ్... అన్నాడీఎంకే రెబెల్ ఎమ్మెల్యేలతో కీలక భేటీ

- తమిళనాడు అసెంబ్లీలో బలపరీక్ష
- విజయ్ టీవీకేకు మద్దతు ప్రకటించిన షణ్ముగం నేతృత్వంలోని ఎమ్మెల్యేలు
- పూర్తిగా ప్రమాదంలో పడిపోయిన అన్నాడీఎంకే ఉనికి

మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# మద్యం మహమ్మారి...

- ఆదాయం కోసం ప్రభుత్వాల పరుగులు - నాశనం అవుతున్న కుటుంబాల భవిష్యత్తు
- తమిళనాడు సీఎం విజయ్ నిర్ణయం తెలుగు రాష్ట్రాలకు అద్దం పట్టిందా?

దేశ రాజకీయాల్లో అరుదుగా కనిపించే ఒక ధైర్య నిర్ణయం తమిళనాడులో వెలుగుచూసింది. ప్రార్థనా స్థలాలు, విద్యాసంస్థలు, బస్ స్టేషన్లకు 500 మీటర్ల పరిధిలో ఉన్న 717 ప్రభుత్వ ఆధ్వర్యంలోని టి ఏ ఎస్ ఎం ఏ సి మద్యం దుకాణాలను మూసివేయాలని సీఎం విజయ్ ఆదేశించడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

ఈ నిర్ణయం కేవలం పరిపాలనా చర్య కాదు... సమాజానికి ఒక సందేశం. "ప్రభుత్వ ఆదాయం కంటే ప్రజల ఆరోగ్యం ముఖ్యం" అనే సంకేతం. ఇదే సమయంలో తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకవైపు ప్రభుత్వాలు సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు సహాయం చేస్తున్నామని చెబుతుంటే... మరోవైపు అదే ప్రజల జేబుల్లోని డబ్బును మద్యం ద్వారా తిరిగి లాగేస్తున్నాయనే ఆవేదన సామాజిక వర్గాల్లో పెరుగుతోంది.

### రెండు తెలుగు రాష్ట్రాల్లో మద్యం వ్యాపారం - వేల కోట్ల సామ్రాజ్యం

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మద్యం ఇప్పుడు ఒక "రెవెన్యూ మెషిన్"గా మారిపోయింది. గత పదేళ్లలో రెండు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం లక్ష కోట్లను దాటిందని ఆర్థిక వర్గాల అంచనా.

### ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి

2014లో రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఆర్థిక లోటుతో పోరాడింది. ఆ సమయంలో ప్రభుత్వాలకు మద్యం ఆదాయం ప్రధాన ఆధారంగా మారింది.

**అంచనా గణాంకాలు:**

2014–15లో మద్యం ఆదాయం: సుమారు ?11,500 కోట్లు

2018–19 నాటికి: ?17,000 కోట్లకు పైగా

2022–23లో: 25,000 కోట్లకు సమీపం

2025 నాటికి అంచనా వార్షిక ఆదాయం: 30,000 కోట్లకు చేరువ

గత పదేళ్లలో కలిపి ఆంధ్రప్రదేశ్‌లో మద్యం ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం సుమారు 2 లక్షల కోట్లకు చేరిందని ఆర్థిక విశ్లేషకుల అంచనా.

### తెలంగాణలో మద్యం మార్కెట్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అత్యధిక ఎక్సైజ్ ఆదాయం సంపాదించే రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచింది.

**అంచనా గణాంకాలు:**

2014–15లో ఆదాయం: ?10,800 కోట్లు

2019–20లో: 18,000 కోట్లకు పైగా

2023–24లో: 24,000 కోట్లకు పైగా

2025 నాటికి అంచనా: ?28,000 కోట్ల దిశగా

గత పదేళ్లలో తెలంగాణలో మద్యం ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం సుమారు ?1.8 లక్షల కోట్లకు చేరినట్లు ఆర్థిక వర్గాల అంచనా.

### అయితే ఈ డబ్బు ఎవరి ఖర్చుతో వస్తోంది?

ప్రభుత్వ ఖజానాకు చేరుతున్న ఈ వేల కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి వస్తున్నాయి?

సమాధానం ఒక్కటే - సామాన్య ప్రజల జేబుల నుంచి.

రోజువారీ కూలీలు, చిన్న ఉద్యోగులు, ఆటో డ్రైవర్లు, రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువత... వీళ్లే మద్యం మార్కెట్‌కు ప్రధాన వినియోగదారులు. కుటుంబ అవసరాలకు వెళ్లాల్సిన డబ్బు మద్యం దుకాణాల వద్ద కరిగిపోతోందనే విమర్శలు ఉన్నాయి.

మద్యం వల్ల నాశనం అవుతున్న కుటుంబాలు

ప్రభుత్వ గణాంకాలు ఎంత చెప్పినా... గ్రామాల్లో కనిపించే వాస్తవ దృశ్యాలు మరింత భయంకరంగా ఉన్నాయి.

### కుటుంబ హింస పెరుగుదల

**మహిళా సంఘాల అంచనా ప్రకారం:**

కుటుంబ కలహాల్లో 60% కేసులకు మద్యం కారణం

గృహ హింస కేసుల్లో అధిక శాతం మద్యం మత్తులోనే జరుగుతున్నాయి

పిల్లల చదువులు మధ్యలో ఆగిపోవడానికి కూడా మద్యం ఒక ప్రధాన కారణం

ఆరోగ్య సమస్యలు

**ప్రతి ఏడాది వేలాది మంది:**

లివర్ వ్యాధులు

కిడ్నీ సమస్యలు

గుండె జబ్బులు

మానసిక ఒత్తిడి

ప్రమాదాలు

**వంటి సమస్యలతో ఆసుపత్రుల్లో చేరుతున్నారు.**

ప్రభుత్వాలు ఒకవైపు ఆరోగ్యశ్రీ వంటి పథకాలపై వేల కోట్లు ఖర్చు చేస్తుంటే... మరోవైపు అదే వ్యాధులకు ప్రధాన కారణమైన మద్యం అమ్మకాలపై ఆధారపడుతున్నాయనే విమర్శ బలపడుతోంది.

యువత భవిష్యత్తు ప్రమాదంలో గత పదేళ్లలో రెండు రాష్ట్రాల్లో యువతలో మద్యం వినియోగం గణనీయంగా పెరిగిందని సామాజిక అధ్యయనాలు చెబుతున్నాయి.

### కళాశాలల సమీపంలో బెల్ట్ షాపులు, బార్లు పెరగడం వల్ల:

చదువులపై ప్రభావం

వ్యసనాల పెరుగుదల

నేరాల వైపు మళ్లడం

రోడ్డు ప్రమాదాలు

మానసిక ఆరోగ్య సమస్యలు

రోజురోజుకూ పెరుగుతున్నాయి.

బెల్ట్ షాపుల భూతం

అధికారిక మద్యం దుకాణాల కంటే గ్రామాల్లో అక్రమ బెల్ట్ షాపుల ప్రభావం మరింత ప్రమాదకరం.

**చాలా చోట్ల:**

స్కూల్ పక్కనే బెల్ట్ షాపులు

మహిళల నిరసనలపై రాజకీయ ఒత్తిళ్లు

స్థానిక నేతల అండదండలు

పోలీసు వ్యవస్థపై ఆరోపణలు

సర్వసాధారణంగా మారిపోయాయనే విమర్శలు ఉన్నాయి.

సంక్షేమ పథకాల డబ్బు... తిరిగి మద్యం షాపులకే?

ఇది ఇప్పుడు ప్రజల్లో వినిపిస్తున్న అతిపెద్ద విమర్శ.

**ప్రభుత్వాలు:**

అమ్మఒడి

రైతు భరోసా

పెన్షన్లు

మహిళా పథకాలు

ఇస్తున్నా... అదే డబ్బులో గణనీయమైన భాగం మద్యం దుకాణాల ద్వారా తిరిగి ప్రభుత్వ ఖజానాకే వెళ్తోందని సామాజిక కార్యకర్తలు అంటున్నారు.

తమిళనాడు చూపిన మార్గం

తమిళనాడు సీఎం విజయ్ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద చర్చకు దారితీసింది.

### ప్రార్థనా స్థలాలు, స్కూల్స్, బస్ స్టేషన్ల సమీపంలో మద్యం దుకాణాలను మూసివేయడం అంటే:

యువత రక్షణ

మహిళల భద్రత

సామాజిక బాధ్యత

ప్రజా ఆరోగ్యం

వైపు ఒక ముందడుగుగా చూస్తున్నారు.

తెలుగు సీఎంలు ఏమి చేయాలి?

**సామాజిక వర్గాలు సూచిస్తున్న ముఖ్యమైన చర్యలు:**

1. విద్యాసంస్థల పరిధిలో మద్యం నిషేధం 500 మీటర్ల కాదు... కనీసం 1 కిలోమీటర్ పరిధిలో మద్యం దుకాణాలు లేకుండా చూడాలి.
2. బెల్ట్ షాపుల నిర్మూలన ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలి.
3. మహిళల అభిప్రాయానికి ప్రాధాన్యం గ్రామ సభల ద్వారా మద్యం దుకాణాల అనుమతిపై నిర్ణయం తీసుకునే విధానం తీసుకురావాలి.
4. వ్యసన విముక్తి కేంద్రాలు ప్రతి జిల్లాలో ప్రభుత్వ ఆధ్వర్యంలో డీ–అడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి.
5. ఆదాయం కంటే ఆరోగ్యానికి ప్రాధాన్యం ఎక్సైజ్ ఆదాయాన్ని తగ్గించినా... ప్రజల ఆరోగ్యం, కుటుంబాల భవిష్యత్తు కాపాడే విధానాలు తీసుకురావాలి.

చివరి మాట

మద్యం ద్వారా వచ్చే వేల కోట్ల ఆదాయం ప్రభుత్వాలకు లాభం కావచ్చు. కానీ అదే సమయంలో లక్షల కుటుంబాల కన్నీళ్లు, పాడైపోయిన జీవితాలు, అనాథలవుతున్న పిల్లలు, కూలిపోతున్న కుటుంబ వ్యవస్థ... ఇవన్నీ కూడా ఆ ఆదాయానికి మరో ముఖం.

ప్రభుత్వాలు ప్రజలను కాపాడటానికే ఉండాలి గానీ...

ప్రజల బలహీనతలపై ఆదాయం సంపాదించే వ్యవస్థగా మారకూడదనే భావన సమాజంలో బలపడుతోంది.

తమిళనాడు సీఎం విజయ్ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు ఒక రాష్ట్ర పరిమితి దాటి దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది.

ఇప్పుడు ప్రశ్న ఒక్కటే –

తెలుగు రాష్ట్రాల్లో కూడా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ధైర్య నిర్ణయాలు వస్తాయా? లేక మద్యం ఆదాయమే పాలనకు ప్రాణాధారంగా కొనసాగుతుందా..! అనేది వేచి చూడాల్సిందే..?

# అస్సాం సీఎంగా రెండోసారి హిమంత బిశ్వ శర్మ.. ఘనంగా ప్రమాణ స్వీకారం

అస్సాంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి వరుసగా మూడోసారి అధికారాన్ని నిలబెట్టుకుంది. ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వ శర్మ వరుసగా రెండోసారి ప్రమాణ స్వీకారం చేశారు. గువాహటిలోని ఖానాపారాలో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య.. హిమంత బిశ్వ శర్మ చేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. అస్సాం సంప్రదాయ వస్త్రధారణలో ఉన్న శర్మ, ప్రమాణం చేస్తున్న సమయంలో పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. హిమంతతో పాటు మరో ఐదుగురు మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరిలో కేంద్ర మాజీ మంత్రి రామేశ్వర్ తేలి, అసోం గణ పరిషత్ (ఏజీపీ) అధ్యక్షుడు అతుల్ బోరా, యునైటెడ్ పీపుల్స్ పార్టీ లిబరల్ (యూపీపీఎల్) నేత చరణ్ బోరో, సీనియర్ బీజేపీ నేత అజంత నియోగ్ ఉన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్‌తో పాటు 22 ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, బీజేపీ జాతీయ నాయకులు హాజరయ్యారు. వీరితో పాటు అస్సాంలోని వైష్ణవ మఠాలకు చెందిన 15 మంది సత్రాధికారులు వంటి ప్రముఖ మత పెద్దలు, పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు.

ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి స్పష్టమైన ఆధిక్యంతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో హిమంత బిశ్వ శర్మ రెండోసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. ఆయన తొలిసారిగా 2021లో సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన నాయకత్వంలో బీజేపీ ఈశాన్య రాష్ట్రమైన అస్సాంలో తన రాజకీయ ఆధిపత్యాన్ని మరింత సుస్థిరం చేసుకుంది. ప్రమాణ స్వీకారానికి ముందు బీజేపీ, ఎన్డీయే శాసనసభా పక్ష నేతగా హిమంత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఆయన గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని కోరారు.

# తెలంగాణలో కొండెక్కిన కోడి.. భారీగా పెరిగిన చికెన్ ధరలు

తెలంగాణలో మాంసం ప్రియులకు చికెన్ ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. గత పది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత పెరగడంతో కోడి మాంసం ధరలు అమాంతం ఆకాశాన్నంటాయి. కేవలం పది రోజుల వ్యవధిలోనే కిలో చికెన్‌పై దాదాపు రూ.100 వరకు ధర పెరగడం వినియోగదారులను ఆందోళనకు గురిచేస్తోంది. వారం క్రితం వరకు రూ.240కి లభించిన స్కిన్‌లెస్ చికెన్, ప్రస్తుతం హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో రూ.350 నుంచి రూ.370 వరకు పలుకుతోంది. దీంతో కిలో కొనాలనుకునే సామాన్యులు అరకిలోతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

రాష్ట్రంలో 45 డిగ్రీలకు పైగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు పౌల్ట్రీ రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. తీవ్రమైన వడగాడ్పుల కారణంగా ఫారాల్లోని కోళ్లు ఒత్తిడికి గురవుతూ ఆహారం సరిగ్గా తీసుకోవడం లేదని, వేడిని తట్టుకోలేక పెద్ద సంఖ్యలో మృత్యువాత పడుతున్నాయని పౌల్ట్రీ ఫారాల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోళ్ల మరణాల వల్ల మార్కెట్‌కు సరఫరా సగానికి పైగా పడిపోయింది. సాధారణంగా వేసవిలో వినియోగం తక్కువగా ఉన్నప్పటికీ, ఈసారి డిమాండ్‌కు తగిన సరఫరా లేకపోవడంతో ధరలు అదుపు తప్పాయి. ఈ ధరల పెరుగుదలకు కేవలం ఎండలే కాకుండా పెరిగిన దాణా ఖర్చులు, రవాణా వ్యయం కూడా అదనపు భారంగా మారాయి. వేసవిలో కోళ్లను సురక్షితంగా తరలించేందుకు ప్రత్యేక శీతలీకరణ ఏర్పాట్లు చేయాల్సి రావడం రిటైల్ వ్యాపారులపై మరింత భారం మోపుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో, రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత కొనసాగితే చికెన్ ధర కిలో రూ.400 మార్కును తాకినా ఆశ్చర్యపోనవసరం

లేదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. చికెన్ ధరలు పెరగడంతో చాలా మంది వినియోగదారులు మటన్, చేపల వంటి ప్రత్యామ్నాయాల వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో మటన్ కిలో రూ.800 నుంచి రూ.1000 మధ్య విక్రయిస్తుండగా, బొచ్చ, రవ్వ వంటి చేపలు కిలో రూ.200, కొర్రమీను వంటివి రూ.300 వరకు అమ్ముతున్నారు.

# తెలంగాణలో కొండెక్కిన కోడి.. భారీగా పెరిగిన చికెన్ ధరలు

- మొదటి పేజీ తరువాయి

తీవ్రత పెరగడంతో కోడి మాంసం ధరలు అమాంతం ఆకాశాన్నంటాయి. కేవలం పది రోజుల వ్యవధిలోనే కిలో చికెన్‌పై దాదాపు రూ.100 వరకు ధర పెరగడం వినియోగదారులను ఆందోళనకు గురిచేస్తోంది. వారం క్రితం వరకు రూ.240కి లభించిన స్కిన్‌లెస్ చికెన్, ప్రస్తుతం హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో రూ.350 నుంచి రూ.370 వరకు పలుకుతోంది. దీంతో కిలో కొనాలనుకునే సామాన్యులు అరకిలోతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

రాష్ట్రంలో 45 డిగ్రీలకు పైగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు పౌల్ట్రీ రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. తీవ్రమైన వడగాడ్పుల కారణంగా ఫారాల్లోని కోళ్లు ఒత్తిడికి గురవుతూ ఆహారం సరిగ్గా తీసుకోవడం లేదని, వేడిని తట్టుకోలేక పెద్ద సంఖ్యలో మృత్యువాత పడుతున్నాయని పౌల్ట్రీ ఫారాల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోళ్ల మరణాల వల్ల మార్కెట్‌కు సరఫరా సగానికి పైగా పడిపోయింది. సాధారణంగా వేసవిలో వినియోగం తక్కువగా ఉన్నప్పటికీ, ఈసారి డిమాండ్‌కు తగిన సరఫరా లేకపోవడంతో ధరలు అదుపు తప్పాయి. ఈ ధరల పెరుగుదలకు కేవలం ఎండలే కాకుండా పెరిగిన దాణా ఖర్చులు, రవాణా వ్యయం కూడా అదనపు భారంగా మారాయి. వేసవిలో కోళ్లను సురక్షితంగా తరలించేందుకు ప్రత్యేక శీతలీకరణ ఏర్పాట్లు చేయాల్సి రావడం రిటైల్ వ్యాపారులపై మరింత భారం మోపుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో, రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత కొనసాగితే చికెన్ ధర కిలో రూ.400 మార్కును తాకినా ఆశ్చర్యపోనవసరం లేదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. చికెన్ ధరలు పెరగడంతో చాలా మంది వినియోగదారులు మటన్, చేపల వంటి ప్రత్యామ్నాయాల వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో మటన్ కిలో రూ.800 నుంచి రూ.1000 మధ్య విక్రయిస్తుండగా, బొచ్చ, రవ్వ వంటి చేపలు కిలో రూ.200, కొర్రమీను వంటివి రూ.300 వరకు అమ్ముతున్నారు.

# రాయదుర్గంలో ప్రభుత్వ భూముల వేలం.. ఎకరాకు కనీస ధర రూ.139 కోట్లు!

- మొదటి పేజీ తరువాయి

రూ.139 కోట్లుగా నిర్ధారించడం విశేషం.

తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (టీఎస్ఐఐసీ) ఈ మేరకు మే 6న అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, రాయదుర్గం పాన్మక్తాలోని సర్వే నెం. 83/1లో ఉన్న హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలో ఈ భూములు ఉన్నాయి. మొత్తం 11.38 ఎకరాల భూమిని రెండు ప్లాట్లుగా విభజించి 'యాజ్ ఈజ్ వేర్ ఈజ్' ప్రాతిపదికన ఈ–వేలం వేయనున్నారు.

**వేలం వివరాలు:**

ప్లాట్ 1గా ఒ 1ఖీ: సుమారు 6.29 ఎకరాల విస్తీర్ణం ఉన్న ఈ ప్లాటుకు మే 28, 2026న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు వేలం జరుగుతుంది.

ప్లాట్ గా4: సుమారు 5.09 ఎకరాల విస్తీర్ణం ఉన్న ఈ స్థలానికి జూన్ 1, 2026న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు వేలం నిర్వహిస్తారు. వేలంలో పాల్గొనాలనుకునే వారు ఒక్కో ప్లాటుకు రూ.10 కోట్ల ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఈఎండీ) చెల్లించాల్సి ఉంటుంది. బిడ్లను ఎకరాకు కోటి రూపాయల చొప్పున పెంచుతూ వెళ్లాలి. ఆసక్తిగల డెవలపర్లు, సంస్థల కోసం మే 18న ఉదయం 11:30 గంటలకు రాయదుర్గంలోని టీ–హబ్‌లో ప్రీ–బిడ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఎంఎస్ టీసీ లిమిటెడ్ ద్వారా ఈ–వేలం ప్రక్రియను నిర్వహించనున్నారు.

**భూముల ప్రత్యేకత:**

హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు సమీపంలో ఉన్న ఈ భూములు ఐటీ, వాణిజ్య కారిడార్‌లో అత్యంత కీలకంగా ఉన్నాయి. క్వాల్‌కామ్ భవనానికి ఎదురుగా, టీ–హబ్, టీ–వర్క్స్ వంటి ఆవిష్కరణ కేంద్రాలకు దగ్గరలో ఉండటం వీటి విలువను పెంచుతోంది. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్), రాయదుర్గం మెట్రో స్టేషన్, అంతర్జాతీయ విమానాశ్రయానికి కూడా మెరుగైన కనెక్టివిటీ ఉంది. ఈ ప్లాట్లు మల్టీ–యూజ్ జోనింగ్‌లో ఉండటం వల్ల రెసిడెన్షియల్, కమర్షియల్, రిటైల్ లేదా హాస్పిటాలిటీ ప్రాజెక్టులు నిర్మించుకునే వెసులుబాటు ఉంటుంది.

గతంలోనూ ఇదే ప్రాంతంలో జరిగిన వేలం ప్రభుత్వానికి భారీ ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. 2025 అక్టోబర్‌లో ఎకరాకు రూ.101 కోట్ల కనీస ధరతో వేలం నిర్వహిస్తే, గరిష్ఠంగా రూ.177 కోట్లు పలికింది. ఆ అనుభవంతో ప్రభుత్వం ఈసారి కనీస ధరను రూ.139 కోట్లకు పెంచింది. హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో బలమైన డిమాండ్ ఉన్న నేపథ్యంలో ఈ వేలంపై డెవలపర్లు, కార్పొరేట్ సంస్థలు భారీ ఆసక్తి చూపే అవకాశం ఉంది. ఈ వేలం ఫలితాలు హైదరాబాద్ ప్రీమియం రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు కొత్త బెంచ్‌మార్క్‌లను నిర్దేశిస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# నీట్ యూజీ 2026 పరీక్ష రద్దు.. మళ్లీ నిర్వహణకు ఎన్టీఏ నిర్ణయం

దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు రాసిన నీట్ యూజీ 2026 ప్రవేశ పరీక్షపై కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. మే 3న నిర్వహించిన ఈ పరీక్షను రద్దు చేస్తున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) అధికారికంగా ప్రకటించింది. పరీక్షను మళ్లీ నిర్వహిస్తామని, కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపేందుకు కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కి అప్పగించింది. పరీక్ష నిర్వహణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో మే 8న ఈ అంశాన్ని కేంద్ర దర్యాప్తు సంస్థల దృష్టికి తీసుకెళ్లినట్లు ఎన్టీఏ తెలిపింది. కేంద్ర ఏజెన్సీలు, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల నుంచి అందిన సమాచారం, దర్యాప్తు నివేదికల ఆధారంగా పరీక్ష ప్రక్రియ విశ్వసనీయతను కాపాడలేమని నిర్ధారణకు వచ్చినట్లు పేర్కొంది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో మే 3న జరిగిన పరీక్షను రద్దు చేయాలని నిర్ణయించినట్లు ఎన్టీఏ తన ప్రకటనలో వివరించింది.

పరీక్ష రద్దు నిర్ణయం విద్యార్థులకు, వారి కుటుంబాలకు అసౌకర్యం కలిగిస్తుందని అంగీకరించిన ఎన్టీఏ, జాతీయ పరీక్షా వ్యవస్థపై విశ్వసనీయతను, సమగ్రతను కాపాడేందుకు ఇది తప్పనిసరి అని పేర్కొంది. దర్యాప్తునకు సీబీఐకి పూర్తి సహకారం అందిస్తామని, అవసరమైన అన్ని రికార్డులను అందజేస్తామని హామీ ఇచ్చింది. విద్యార్థుల నుంచి అదనపు ఫీజు వసూలు చేసేదిలేదు.. పాత రిజిస్ట్రేషన్లే వర్తిస్తాయి: ఎన్టీఏ

మళ్లీ నిర్వహించే పరీక్ష కోసం విద్యార్థులు కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన

అవసరం లేదని ఎన్టీఏ స్పష్టం చేసింది. పాత రిజిస్ట్రేషన్ వివరాలే చెల్లుబాటు అవుతాయని, అదనపు పరీక్ష ఫీజు కూడా వసూలు చేయబోమని తెలిపింది. అంతేగాక ఇప్పటికే చెల్లించిన ఫీజును విద్యార్థులకు తిరిగి వాపసు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. కొత్త పరీక్ష తేదీలు, అడ్మిట్ కార్డుల జారీకి సంబంధించిన సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్‌ను మాత్రమే అనుసరించాలని, సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న అనధికారిక సమాచారాన్ని నమ్మవద్దని విద్యార్థులు, తల్లిదండ్రులకు సూచించింది.

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ.. లొంగిపోయిన కీలక నేత

మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు పసునూరి నరహరి అలియాస్ సంతోష్ సుమారు మూడు దశాబ్దాల అజ్ఞాత జీవితానికి స్వస్తి పలికి పోలీసుల ఎదుట లొంగిపోయారు. తెలంగాణలోని హనుమకొండ జిల్లా కాజీపేట మండలం సోమిడికి చెందిన నరహరి, 1996 నుంచి మావోయిస్టు పార్టీలో చురుగ్గా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఝార్ఖండ్‌లోని సరండా అడవుల్లో భద్రతా బలగాలు పొలిట్ బ్యూరో సభ్యుడు మిసిర్ బెస్ర కోసం ముమ్మరంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో నరహరి తన భార్యతో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోయారు. గత 28 ఏళ్లుగా పార్టీలో పలు కీలక ఆపరేషన్లలో పాల్గొన్న ఆయన, కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. నరహరి లొంగుబాటు పార్టీకి పెద్ద ఎదురుదెబ్బగా భావిస్తున్నారు. ప్రస్తుతం మావోయిస్టు అగ్రనేతలు ముప్పాళ్ల లక్ష్మణరావు (గణపతి), మిసిర్ బెస్ర వంటి వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. అటు ఛత్తీస్‌గఢ్, ఇటు ఝార్ఖండ్ సరిహద్దుల్లో బలగాల పహారా పెరగడంతో మరికొందరు నేతలు కూడా జనజీవన స్రవంతిలోకి వచ్చే అవకాశం ఉందని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## పామిడిలో వివాహ రిసెప్షన్‌కు హాజరైన వైయస్ జగన్

- మొదటి పేజీ తరువాయి

వీరాంజనేయులు నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతన వధూవరులు లిఖిత, చైతన్యమిత్రలను కలిసి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైసీపీ నేత నిత్యానందరెడ్డికి 14 రోజుల రిమాండ్

కడప జిల్లా రాజకీయాల్లో సంచలనం సృష్టించిన పెద్ద దస్తగిరి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేత నిత్యానందరెడ్డికి న్యాయస్థానం రిమాండ్ విధించింది.

పెద్ద దస్తగిరి హత్య కేసులో అరెస్టయిన వైసీపీ నేత నిత్యానందరెడ్డిని పోలీసులు ఈరోజు న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. విచారణ అనంతరం న్యాయస్థానం ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు ఆయన్ని కడప సెంట్రల్ జైలుకు తరలించారు. కడప జిల్లాలో కీలక నేతగా ఉన్న నిత్యానందరెడ్డి అరెస్ట్, రిమాండ్ ఇప్పుడు రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. ఫ్యాక్షన్ రాజకీయాలు, పాత కక్షల నేపథ్యంలోనే ఈ హత్య జరిగిందా అనే కోణంలో చర్చ సాగుతోంది. ఈ కేసు తదుపరి విచారణలో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## మే 15న పుట్టపర్తి నుంచి ఏం టేకాఫ్ అవుతుందో ఊహించగలరా?

- మొదటి పేజీ తరువాయి

నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నారు. ఈ మెగా ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షం గా, పరోక్షంగా దాదాపు 20 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని అంచనా. రాష్ట్రంలో రక్షణ రంగ ఉత్పాదనను ప్రోత్సహించడంలో భాగంగా ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. శంకుస్థాపన కార్యక్రమం సమీపిస్తున్న తరుణంలో, మంత్రి నారా లోకేష్ చేసిన ఈ టీజర్ ట్వీట్ ప్రాజెక్టుపై సర్వత్రా ఆసక్తిని పెంచుతోంది.

## ఆయనకు న్యాయం చేయండి... ఇంకా బంగ్లాదేశ్ జైల్లోనే మగ్గుతున్నారు

బంగ్లాదేశ్‌లో 500 రోజులకు పైగా జైలులో ఉన్న ఇస్కాన్ సన్యాసి చిన్మయ్ కృష్ణ దాస్ ప్రభుకు తక్షణమే న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. ఆయనకు వైద్య సహాయం అందించడంతో పాటు, వెంటనే బెయిల్ మంజూరు చేయాలని బంగ్లాదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొందరు మానవ హక్కుల కార్యకర్తలు ప్రదర్శిస్తున్న మౌనాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఈ అంశంపై పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. "500 రోజులకు పైగా జైలు, పదేపదే బెయిల్ నిరాకరణ. ఆయన తరఫు న్యాయవాదులను కూడా కోర్టు హాలులో బెదిరిస్తుంటే ఇక న్యాయం ఎలా జరుగుతుంది? మైనారిటీ హిందూ సమాజం హక్కుల కోసం పోరాడటం నేరమా?" అని ప్రశ్నించారు. కాషాయ వస్త్రాలు ధరించిన ఒక ఆధ్యాత్మిక గురువును నేరస్థుడిలా చూస్తూ, ఆయన గొంతు నొక్కుతుంటే ప్రపంచం మౌనంగా ఉండకూడదని పవన్ కల్యాణ్ అన్నారు. "కొన్ని అంశాలపై హ్యాష్‌ట్యాగ్‌లతో రాత్రికి రాత్రే స్పందించే నకిలీ సెక్యులరిస్టులు, సెలెక్టివ్ మానవ హక్కుల కార్యకర్తలు ఈ విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారు? వారి మానవత్వానికి కూడా ఫిల్టర్ ఉందా?" అని పవన్ విమర్శించారు. చిన్మయ్ కృష్ణ దాస్ ప్రభుకు వెంటనే న్యాయపరమైన సహాయం, వైద్యం అందించి, బెయిల్‌పై విడుదల చేయాలని ఆయన కోరారు.

## షణ్ముగం నివాసానికి విజయ్... అన్నాడీఎంకే రెబెల్ ఎమ్మెల్యేలతో కీలక భేటీ

తమిళనాడు రాజకీయాల్లో మే 10న విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పరిస్థితులు అత్యంత వేగంగా మారుతున్నాయి. రేపు (మే 13) జరగనున్న ఫ్లోర్ టెస్ట్ కు ముందు అన్నాడీఎంకేలో చీలిక రావడం విజయ్ ప్రభుత్వానికి పెద్ద ఊరటనిచ్చే పరిణామం అని చెప్పవచ్చు. ప్రభుత్వ ఏర్పాటుకు ముందు మెజారిటీ మార్క్ (118)కు కొద్దిగా దూరంలో నిలిచిన టీవీకే అధినేత విజయ్ క్రమంగా పలు పార్టీల నుంచి మద్దతు లభించింది. రేపు (మే 13) బలపరీక్ష నేపథ్యంలో, అన్నాడీఎంకే సీనియర్ నేత సీవీ షణ్ముగం నాయకత్వంలో సుమారు 30 మంది ఎమ్మెల్యేలు విజయ్‌కు మద్దతు ఇచ్చేందుకు సిద్ధమవ్వడం సంచలనం రేపింది. తాజాగా రెబల్ నేత షణ్ముగం ఇంటికి విజయ్ స్వయంగా వెళ్లారు. షణ్ముగం, వేలుమణి సహా 30 మంది ఎమ్మెల్యేలతో ఆయన భేటీ అయ్యారు. ఈ సమావేశంలో భవిష్యత్తు రాజకీయ వ్యూహాలు, మంత్రి పదవుల కేటాయింపుపై ఈ భేటీలో విజయ్ చర్చించినట్లు సమాచారం. ఈ పరిణామం విజయ్ ముఖ్యమంత్రిగా తన అధికారాన్ని సుస్థిరం చేసుకోవడానికి మార్గం సుగమం చేసింది. పార్టీపై పట్టు కోల్పోయిన పళనిస్వామికి ఇప్పుడు కేవలం 17 మంది ఎమ్మెల్యేలు మాత్రమే మిగిలి ఉన్నారు. గత ఎన్నికల్లో పొత్తుల విషయంలో ఆయన అనుసరించిన మొండి వైఖరే పార్టీలో అసంతృప్తికి, తాజా చీలికకు ప్రధాన కారణమని సొంత పార్టీ నేతలే బహిరంగంగా విమర్శిస్తున్నారు. షణ్ముగం, వేలుమణి వంటి కీలక నేతలు విజయ్ వైపు మొగ్గు చూపడంతో అన్నాడీఎంకే ఉనికి ఇప్పుడు ప్రమాదంలో పడింది.

## తాగునీటికి సంబంధించిన నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం సహించను - జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు మే 12**



తాగునీటికి సంబంధించిన నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యాన్ని ఎంత మాత్రమూ సహించబోనని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. నిబంధనల మేరకు పనిచేయకపోతే కాంట్రాక్టర్లతోపాటు అధికారులపైనా కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు. కొండపి నియోజకవర్గంలో జరుగుతున్న తాగునీటి నిర్మాణ పనుల పురోగతిపై మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఆర్.డబ్ల్యు. ఎస్. పర్యవేక్షణలో జరుగుతున్న పనుల గురించి అధికారులు ఈ సందర్భంగా వివరించారు. కాగా, ఆశించిన స్థాయిలో పురోగతి కచ్చితంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. పెండింగ్ పనులను తక్షణమే ప్రారంభించేలా చూడాలని ఆదేశించారు. బిల్లుల చెల్లింపులో ఎలాంటి జాప్యం ఉండదని కూడా కలెక్టర్ చెప్పారు. కాంట్రాక్టర్లు ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో డిపిఓ వెంకటేశ్వరరావు, జడ్పీ సీఈవో చిరంజీవి, ఆర్.డబ్ల్యు.ఎస్. డి.ఈ. మహేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


# పెన్ పవర్

MARKAPURAM మార్కాపురం

## మార్కాపురం - ప్రకాశం


# చెరువు దారి ఆక్రమణపై అధికారుల చర్య

### 'పెన్ పవర్' కథనానికి స్పందన..

### ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటు

### పుల్లల చెరువు ప్రజల్లో హర్షం






**పుల్లల చెరువు పెన్ పవర్ మే 12**

పుల్లల చెరువు గ్రామంలో చెరువుకు వెళ్లే రహదారి ఆక్రమణ అంశంపై రెవెన్యూ అధికారులు స్పందించారు. ఈ నెల రెండో తేదీన "చెరువు రహదారి ఆక్రమణ" శీర్షికతో వెలువడిన 'పెన్ పవర్' కథనం స్థానికంగా చర్చనీయాంశమై, ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. దీనిపై అప్రమత్తమైన రెవెన్యూశాఖ అధికారులు గురువారం గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఆక్రమణకు గురైన రహదారి ప్రభుత్వ భూమి అని స్పష్టం చేస్తూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. చెరువుకు వెళ్లే ఈ దారి పలు దశాబ్దాలుగా గ్రామ ప్రజలు వినియోగిస్తున్నారని స్థానికులు తెలిపారు. అయితే ఇటీవల కొంతమంది వ్యక్తులు ఆ మార్గాన్ని తమ ఆధీనంలోకి తీసుకునేందుకు ప్రయత్నించడంతో గ్రామస్తుల్లో ఆందోళన నెలకొంది. రహదారిపై మట్టికుప్పలు వేయడం, సరిహద్దులు మార్చే యత్నాలు జరుగుతున్నాయంటూ గ్రామ ప్రజలు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో 'పెన్ పవర్' ఈ సమస్యను వెలుగులోకి తీసుకొచ్చింది. కథనం ప్రచురితమైన అనంతరం స్పందించిన రెవెన్యూ అధికారులు సంబంధిత భూమి రికార్డులను పరిశీలించి, అది ప్రభుత్వానికి చెందిన భూమేనని నిర్ధారించారు. అనంతరం అక్కడే ప్రత్యేక హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఇది ప్రభుత్వ భూమి. ఎవరైనా ఆక్రమణకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని బోర్డుపై స్పష్టంగా పేర్కొన్నారు. అధికారుల చర్యతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నాళ్లుగానో పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం దొరికిందని స్థానికులు అన్నారు. చెరువు దారి రక్షితంగా ఉండటం వల్ల రైతులు, పశువుల కాపరులు, గ్రామస్తులకు రాకపోకలు సులభమవుతాయని తెలిపారు. ఇకపై ఎలాంటి ఆక్రమణలు జరగకుండా అధికారులు కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చిన మీడియా పాత్ర అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ భూములను కాపాడటంలో అధికారులు ఇదే విధంగా చురుకుగా వ్యవహరిస్తే ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం రెవెన్యూ శాఖ చర్యలతో పుల్లల చెరువు గ్రామంలో ప్రజల్లో నమ్మకం పెరిగిందని స్థానికులు అన్నారు.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

## గుల్మార్గ్ లో గృహ-పట్టణ పథకాలపై సమీక్ష సమావేశం - పాల్గొన్న కమిటీ చైర్మన్ మాగుంట





**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు మే 12**

అధ్యయన సందర్శన కార్యక్రమంలో భాగంగా గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటు కమిటీ చైర్మన్ ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మంగళవారం గుల్మార్గ్ పట్టణంలో కమిటీ సభ్యులతో కలసి గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాలకు సంబంధించిన పలు కేంద్ర పథకాల అమలుపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జమ్మూ, కాశ్మీర్ పరిపాలన శాఖ, గృహ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, గుల్మార్గ్ అభివృద్ధి సంస్థ, బారాముల్లా మునిసిపల్ కౌన్సిల్, శ్రీనగర్ మునిసిపల్ కార్పొరేషన్, ఆర్థిక మంత్రిత్వ శాఖ, హడ్కో, యన్.బి.సి.సి, సి.పి.డబ్ల్యు.డి, స్టేట్ బ్యాంకు, జమ్మూ కాశ్మీర్ బ్యాంకు తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. అమృత్, అమృత్ 2, స్వచ భారత్ మిషన్ , 2.2.2.2. 2.0, పి.యం.ఎస్.వి.ఏ.నిధి, అర్బన్ ఛాలెంజ్ ఫండ్, నుడమ్, పి.యం. ఈ-బస్ సేవ పథకాల పనితీరు, హడ్కో, యన్.బి.సి.సి, సి.పి.డబ్ల్యు.డి, పనితీరు, బారాముల్లా శ్రీనగర్ మునిసిపల్ కార్పోరేషన్ల ఆదాయ పెంపు, బడ్జెట్ నిర్వహణ పై ప్రతినిధులతో కమిటీ సభ్యులు చర్చలు జరిపారు. ఈ చర్చలలో ప్రతినిధులు కోరిన సదుపాయాలు, చేసిన సూచనలను కేంద్ర ప్రభుత్వానికి శిఫార్సు చేస్తానని వారికి మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు.

# శ్రీ హరి హర క్షేత్రంలో వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు

### - 230 కలశాల తో స్వామి వారి అభిషేకం

### - విశేష పూజలు, అభిషేకం, హోమాలు నిర్వహించిన రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు దంపతులు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు మే 12**

హనుమజ్జయంతి సందర్భంగా శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారికి విశేష పూజలు,హోమాలు,అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు దంపతులు, శిద్దా పాండురంగరావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు,ఉభయ దాతలు,భక్తులు రుత్వికుల ఆలయ ధర్మ కర్తల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం శ్రీ గణపతి పూజ, పుణ్యాహవాచనం,అగ్ని ప్రతిష్ట, లక్ష్మి గణపతి హోమము,మూలబింబ మంత్ర హోమములు, మన్య సూక్త హోమము, నవగ్రహ హోమం, శాంతి హోమం, మహా పూర్ణహుతి నిర్వహించారు. తదుపరి శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారికి 230 కలశములతో మరియు పంచామృత ఫలరస, సుగంధ ద్రవ్యములతో స్వామి వారికి అభిషేకం, అనంతరం స్వామి వారి విశేష అలంకరణ...లక్ష నాగ వల్లీ దళార్చన,మహా నైవేద్యం, మహా మంగళ హారతి, మహా మంత్ర పుష్పము, క్షమా ప్రార్థన భక్తి శ్రద్ధలతో నిర్వహించారు భక్తులచే సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం,హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో హనుమాన్ భజన నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం స్వామి వారికి శిద్దా రాఘవ రావు దంపతులు, శిద్దా పాండురంగరావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు భక్తులతో కలసి విశేష పూజలు నిర్వహించారు. శ్రీ శిద్దా వెంకట సుబ్బమ్మ, వెంకటేశ్వర్లు ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు,అన్న ప్రసాదాలు అందజేశారు.

**వైభవంగా శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారి నగరోత్సవం**

హనుమ జయంతి సందర్భంగా శ్రీ హరిహర క్షేత్రం నుండి చీమకుర్తి పుర వీధుల్లో స్వామి వారి నగరోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. చీమకుర్తి కి చెందిన హనుమాన్ భక్తులు, ఆర్యవైశ్య మహిళలు స్వామి వారి నగరోత్సవంలో పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణం ఆలాపన చేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా పెద్ద బాబు, శిద్దా వెంకట ప్రసాద్, శిద్దా కాశీ, శిద్దా సాయి బాబు దంపతులు, ఆలయ ఇంచార్జీ ఎమ్. వెంకటేశ్వర్లు, ఆలయ అర్చకులు సుబ్రమణ్య శర్మ,హరి వెంకట కుమారా చార్యులు,హరి కృష్ణ శర్మ,కృష్ణ శర్మ,ఉభయ దాతలు,భక్తులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో డూప్లికేట్ హాజరు..?

### తప్పుడు ఫోటోలు అప్‌లోడ్ చేస్తున్నారంటూ మేట్‌పై గ్రామస్తుల ఆరోపణలు




**పుల్లల చెరువు పెన్ పవర్ మే 12**

పుల్లలచెరువు మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరుగుతున్నాయంటూ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది కూలీలకు మేట్‌గా వ్యవహరిస్తున్న ఖాసీంవలి అనే వ్యక్తి, పనికి రాని వారి ఫోటోలను కూడా ఎన్ఎమ్ఎమ్ఎస్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నాడని ఆరోపిస్తున్నారు. సోమ, మంగళ వారం రోజులలో అప్‌లోడ్ చేసిన ఫోటోలను పరిశీలిస్తే, తన వద్ద ఉన్న లాగిన్‌ను దుర్వినియోగం చేస్తున్నాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. పని గుర్తింపు సంఖ్య 100503 వద్ద హాజరైన వారి కంటే ఎక్కువ మంది ఫోటోలు అప్‌లోడ్ చేయడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. జాబ్ కార్డు నంబర్ 10724కు చెందిన జంగం వీరమ్మ అనే మహిళా కార్మికురాలు, మస్టర్ రోల్ నంబర్ 6122లో నమోదై ఉండగా, వ్యక్తిగత పనుల నిమిత్తం గుంటూరుకు వెళ్లినప్పటికీ మంగళవారం ఆమె ఉపాధి హామీ పనికి హాజరైనట్టుగా ఫోటోలు అప్‌లోడ్ చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అలాగే జాబ్ కార్డు నంబర్ 11342, మస్టర్ రోల్ నంబర్ 6126కు చెందిన దొడ్డిపల్లి సిద్దయ్య ఉదయం నుంచే తన స్వంత షాపులో పనిచేస్తూ కనిపించినప్పటికీ, అతను కూడా ఉపాధి హామీ పనికి హాజరైనట్టుగా ఫోటోలు నమోదు చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా అనేక సందర్భాల్లో ఇదే తరహాలో ఫోటోలు అప్‌లోడ్ చేస్తున్నారని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పథకాన్ని దుర్వినియోగం చేస్తున్న మేట్‌పై వెంటనే చర్యలు తీసుకోవడంతో పాటు, అతనికి ఉన్న లాగిన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రాజకీయ నాయకుల అండదండలతో ఈ వ్యవహారం కొనసాగుతోందని పలువురు గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి శ్రామికుడికి ఉపాధి హామీ పనులు కల్పించాలని, కేవలం ఇద్దరు లేదా ముగ్గురికే లాగిన్‌లు ఇచ్చి అందరూ వారి వద్దకే వెళ్లి ఫోటోలు దిగే పరిస్థితి సరికాదని శ్రామికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాదిలోనే 50 మంది శ్రామికులకు ఒక మేట్‌ను ఎంపిక చేసిన నేపథ్యంలో, అర్హులైన వారికి లాగిన్‌లు మంజూరు చేసి ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# లక్ష్యానికి.. తూట్లు?

### నిరుపయోగంగా చెత్త సంపద కేంద్రాలు

### లక్షలు వెచ్చించి షెడ్ల నిర్మాణాలు

### తూతూమంత్రంగా అధికారుల తనిఖీలు





**పీసీ పల్లి, పెన్ పవర్ మే 12**

దశాబ్ద కాలంగా స్వచ్ఛ భారత్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ నుంచి గ్రామం వరకు కార్యక్రమాలను చేపడుతోంది. లక్ష్య సాధన దిశగా అవి అమలు కావడం లేదు. చెత్త సంపద కేంద్రాలు నిరుపయోగంగా పడి ఉంటున్నాయి. లక్ష్యం ఆరోగ్య భారత్ నిర్మాణానికి స్వచ్ఛభారత్ మిషన్ ను ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో సదస్సులు, ర్యాలీలు, రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు ఇలా అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. కానీ అవన్ని పబ్లిసిటీ కోసమేనని ఇక్కడి యంత్రాంగం రుజువు చేస్తోంది.. గ్రామాల్లో వెలువడే చెత్తాచెదారం రహదారుల వెంట వేయకుండా షెడ్ల నిర్మాణం చేసి తద్వారా తడి పొడి చెత్త విడివిడిగా వేరుచేసి పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూర్చుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చించి షెడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. గత ప్రభుత్వ పాలనలోనే ప్రారంభమైన వీటి నిర్మాణం కొన్ని గ్రామాలలో పూర్తి చేసుకోగా మరి కొన్ని గ్రామాలలో మధ్యలోనే నిలిచిపోయాయి. ప్రభుత్వం మారడంతో స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ పనులు నిలిపివేసారా అనే అనుమానం ప్రజల్లో కలుగుతోంది. మరి గాంధీ జయంతి వరకు పక్షోత్సవాలను కేంద్రంతో కలిసి రాష్ట్రం నిర్వహించింది. ఇక్కడా అక్కడా కూటమి ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి అయినా షెడ్ల నిర్మాణం పూర్తి అయిన గ్రామాల్లో షెడ్లోనూ వర్మీ కంపోస్ట్ తయారు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. ప్రభుత్వం షెడ్డు నిర్మాణం వాటి వినియోగంపై ఆరా తీసినప్పుడు మాత్రమే మండల స్థాయి అధికారులు పరిశీలన చేపడుతున్నారు. దీనికి కారణంగా పలు గ్రామాలలో షెడ్లు ఉన్నా రహదారుల వెంట చెత్తాచెదారం వేయక తప్పటం లేదు. స్థానిక పీసీ పల్లి మండలంలో వెంగళాయపల్లి గ్రామంలో చెత్త సేకరణ అంతంత మాత్రంగానే ఉంది . అందులో తొట్టెలు అన్ని ఖాళీగా దర్శనమిస్తున్నాయి. సంపద కేంద్రాలు పనిచేయక పోవడం వల్ల పక్కనే చెత్త పోస్తున్నారు. గుంటుపల్లి, అన్నపురెడ్డి పల్లి, శంకరా పురం గ్రామాల్లో చెత్త రోడ్డు పక్కన వేస్తున్నారు. పేడ దిబ్బలు అయితే మరీ రోడ్డు మీద వేస్తున్నారు. దీంతో దుర్వాస వెలువడుతుంది. ప్రజలు ఇబ్బంది ఓలకు గురవుతున్నారు. దోమలు పెరిగి అంటు వ్యాధులు ప్రబలుతున్నాయి. వాతావరణం కలుషితమౌతోందని చెబుతున్నారు.

**ఎంపీడీఓ వివరణ**

ఈ విషయమై ఎంపీడీఓ జివి కృష్ణా రావు ని పెన్ పవర్ చరవాణిలో వివరణ కోరగా ప్రస్తుతం మీటింగ్ లో ఉన్నాను డిప్యూటీ ఎంపీడీఓ ని సంప్రదించమని చెప్పారు. డిప్యూటీ ఎంపీడీఓ కృష్ణా రెడ్డి ఫోన్ ఎత్తలేదు.

# కందుకూరులో - అరకువ్యాలీ కాఫీ షాప్

## -ఇంటూరి నాగేశ్వరరావు చేతులమీదుగా ప్రారంభం








**కందుకూరు పెన్ పవర్, మే 12:**

రాష్ట్రప్రభుత్వం సహకారంతో, పురపాలకశాఖ మెప్మా ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలో ఏర్పాటు చేసిన అరకు వ్యాలీ కాఫీ షాప్ ను స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు. అరకు ప్రాంతంలో పండించిన గింజలతో తయారుచేసిన కాఫీ రుచి అమోఘమని, సీఎం చంద్రబాబునాయుడు అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకువచ్చారని ఎమ్మెల్యే అన్నారు. అరకు వ్యాలీ కాఫీ షాప్ ను ప్రకాశం జిల్లాలో మొదటగా కందుకూరులో ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. మన రాష్ట్రంలో తయారు చేసిన ఉత్పత్తులను ప్రతి ఒక్కరూ కొనుగోలు చేసి ప్రోత్సహించాలని కోరారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు, ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేయడంతో పాటు ప్రోత్సాహకాలు కూడా అందిస్తుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకొని, ప్రతి మహిళ మరి కొంతమందికి ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా అరకు వ్యాలీ కాఫీని ఎమ్మెల్యే స్వయంగా రుచి చూశారు. గిరిజనులు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించి, కొనుగోలు చేశారు. ప్రభుత్వానికి మంచిపేరు, అరకు కాఫీకి విస్తృత ప్రచారం కలిగేలా వ్యాపారం చక్కగా నిర్వహించుకుని దినదినాభివృద్ధి చెందాలని నిర్వాహకులు మాదాల లక్ష్మి, రవీంద్ర దంపతులకు ఎమ్మెల్యే సూచించారు. తక్కువ ధరలతో ఆహార పదార్థాలు అందించే తృప్తి క్యాంటీన్ ను ఇదే ప్రాంగణంలో ఏర్పాటు చేసే ఆలోచన ఉందని, పొదుపు గ్రూపుల మహిళలు ముందుకు వస్తే అది కూడా త్వరలోనే ప్రారంభిస్తామని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.విజయలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.అనూష, టిడిపి నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు, అన్న క్యాంటీన్ చైర్మన్ ఉన్నం కొండలరావు, రాయపాటి శ్రీనివాసరావు,నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కార్యనిర్వాహ కార్యదర్శి షేక్ రూబీ, పలువురు పార్టీ నాయకులు, మెప్మా ఆర్పీలు, గ్రూపుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకలో పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ మే 12**

రాచర్ల మండలం అనుమలవీడు గ్రామంలో మంగళవారం హనుమాన్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలలో వైసిపి నాయకులు ఏపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. తర్వాత అర్చకులు అందించిన తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం భక్తుల కొరకు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. స్వయంగా ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# రీసర్వేతో సమస్యలు పరిష్కారం - జాయింట్ కలెక్టర్

**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు మే 12**

జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి మంగళవారం టంగుటూరు మండలంలో పర్యటించారు. ముందుగా ఐదవ విడత రీసర్వే జరుగుతున్న వల్లూరు గ్రామాన్ని ఆమె సందర్శించారు. ఈ గ్రామంలో గ్రౌండ్ ట్రూతింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. నిబంధనల ప్రకారం ముందుగా నోటీసులు ఇచ్చి రైతుల సమక్షంలోనే ఈ-కేవైసీ చేస్తున్నారా అని ఆరా తీశారు. ఆ విధంగానే అధికారులు చేస్తున్నట్లు స్థానిక రైతులు జాయింట్ కలెక్టరుకు తెలిపారు. రీసర్వే ద్వారా రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని రైతులకు ఈ సందర్భంగా ఆమె భరోసా ఇచ్చారు. అనంతరం టంగుటూరు తహసీల్దారు కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ సందర్శించారు. రీసర్వేకు సంబంధించిన డేటా ను విలేజ్ సర్వేయర్ లాగిన్ లో ఏ విధంగా నమోదు చేస్తున్నారో పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఐసిడిఎస్ అధికారులు ఏర్పాటు చేసిన ' కిషోరి వికాసం ' కార్యక్రమంలో కూడా జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. కిషోర ప్రాయంలోని బాలికల అభివృద్ధి, ఆరోగ్యం, సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ పర్యటనలో ఆమె వెంట జిల్లా సర్వే అధికారి గౌస్ బాషా, ఎంపీడీవో దేవసేన కుమారి, తహసిల్దార్ ఆంజనేయులు, ఇతర అధికారులు ఉన్నారు.




# స్వాతంత్ర సమరయోధుని స్థలానికి రక్షణ కరువు

## పట్టణ నడిబొడ్డున ఉన్న పట్టించుకోని అధికార యంత్రాంగం



**పామూరు, పెన్ పవర్, మే12**

బ్రిటీషుపాలకులను ఎదిరించి బందీలుగా ఉన్న భారతదేశీయులను చైతన్య వంతులనుగావించి ఎన్నో పర్యాయాలు జైలు జీవితం గడిపిన పిల్లలమర్రి సోమయాజులు స్వాతంత్ర సమరయోధుడికి ఇచ్చిన స్థలానికి నేడు రక్షణ కరువైంది. పామూరు పట్టణంలోని పాత తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా గల స్థలంలో నేడు పిచ్చిచెట్లు మలచి, కొంత దురాక్రమనకు గురై అధికారులు, పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శంగా నిలుస్తోంది. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటీషు పాలకుల కాలంలో వారిని ఎదిరించిన పిల్లలమర్రి సోమయాజులు అనే వ్యక్తి అతనిపై బ్రిటీషు వారు నిషేధం విధించడంతో ఈ ప్రాంతంలో అజ్ఞాతవాసం గడిపారు. వంద సంవత్సరాల క్రితం ఎక్కడినుంచి వచ్చారో తెలియదు కాని సీఎస్ పురం మండలంలోని నాగులవరం ఆంజనేయస్వామి దేవస్థానం నందు కొన్నేళ్లపాటు తలదాచుకున్నారు. అనంతరం పామూరులోని దేవాలయం వీధిలో ఒకరింటిని అద్దెకు తీసుకుని బ్రిటీషు పాలకుల యొక్క దురంకహారంపై, దేశ ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ప్రజలకు వివరించేవాడని ప్రజలు తెలుపుతున్నారు. స్వాతంత్ర్య సమరయోధులకు ఇచ్చే ఇంటి స్థలానికి అవసరమైన పాత తహశీల్దారు ఎదురుగా గల స్థలంలో కొంత కేటాయించారు. తనకంటు ఎవరు లేని కారణంగా ఆ స్థలంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని పిల్లలమర్రి సోమయాజులు కోరిక. ఆయన మరణానంతరం ఆస్థలంపై ఎంతో మంది డేగకన్ను వేసి కబ్జాకు ప్రయత్నం చేశారు. కానీ అప్పట్లో తహశీల్దార్గా పని చేస్తున్న ధర్మారావు అప్పటి రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగకుండా వారసులు ఎవ్వరు లేని కారణంగా ఆ స్థలాన్ని గ్రంథాలయానికి కేటాయిస్తున్నట్లు పకడ్బందీగా రికార్డులను తయారు చేసి ఉన్నతాధికారులకు పంపించారు. ఇది జరిగి పాతికేళ్లు కావడంతో ఆ స్థలం కొంతమేర ఆక్రమణకు గురై నేడు చిల్లచెట్లు, పిచ్చిచెట్లగా దర్శనమిస్తుంది. ఇలాగే ఉంటే స్వాతంత్ర్య సమర యోధునికి స్థలానికి కూడా ఎసరపెట్టేందుకు ప్రబుద్దులు తయారవుతున్నారు. ఉన్నత భావాలు, లక్ష్యాలతో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న పిల్లలమర్రి సోమయాజుల పేరిట ఆ స్థలాన్ని ఆక్రమణదారుల నుండి రక్షించి ప్రజలకు ఉపయోగపడేవిధంగా లైబ్రరీని నిర్మించాలని పలువురు పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



**కొనకనమిట్ల పెన్ పవర్ మే 12**

ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కొనకనమిట్ల మండలంలోని చిన్నారికట్ల,సిద్ధవరం,నాగరాజుకుంట గ్రామాలలో ప్రజా సమస్యల పర్యటన నిర్వహించి స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం పశ్చిమ ప్రాంత అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు వెలిగొండ ప్రాజెక్టు వంటి కీలక అంశాల్లో ప్రజలకు అన్యాయం జరిగిందన్నారు. ఆక్రమణలు,అరాచకాలు తప్ప అభివృద్ధి పనులు కనిపించలేదని ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మాత్రం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి,మౌలిక,వసతుల కల్పన,యువతకు ఉపాధి అవకాశాల సృష్టిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కొనకనమిట్ల మండలంలో రూ. 2 వేల కోట్ల వ్యయంతో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని దీని ద్వారా స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. చిన్నారికట్ల,పెదారికట్ల గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండటంతో 2017లో తాము రాత్రివేళ రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్లినట్లు గుర్తుచేశారు. ఆ సమయంలో టీడీపీ ప్రభుత్వం స్పందించి రూ. 55 కోట్లతో పైప్‌లైన్ నిర్మాణ పనులకు ఆమోదం తెలిపిందన్నారు. ప్రస్తుతం ఆ పనులు వేగంగా కొనసాగుతున్నాయని పూర్తయిన తర్వాత ఆయా గ్రామాలకు శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారం కానుందని చెప్పారు. గ్రామ,బూత్ కమిటీలు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ మూరబోయిన బాబురావు,వెలుగొండ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కాశిరెడ్డి, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, నాయకులు జవాజీ భాషాపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# హనుమత్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి పూజలు





**కందుకూరు పెన్ పవర్, మే 12**

హనుమాన్ జయంతిని పురస్కరించుకుని, కందుకూరు పట్టణంలోని శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం సమీపంలో కొలువైన శ్రీరామభక్త దక్షిణముఖ వీరాంజనేయ స్వామిని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టత, హనుమత్ జయంతి ఏర్పాట్ల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, అత్తంటి శ్రీహరినాయుడు, జనసేన పార్టీ నాయకుడు, నిర్వాహకులు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని పునరుద్ధరించాలి

## వినతి పత్రం అందజేసిన దర్శిగుంట్ల ఆదినారాయణ



**సి ఎస్ పురం, పెన్ పవర్ మే 12**

మండలంలోని రేగులచెలక గ్రామానికి చెందిన దర్శిగుంట్ల ఆదినారాయణ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ రాష్ట్ర మహిళ ఆర్థిక సహకార సంస్థ అధ్యక్షురాలు పీతల సుజాతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఆర్థిక సాయాన్ని పెంచాలని, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాల్లో ఇంటి యజమాని మరణించినప్పుడు ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుందని అలాంటి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం జాతీయ సామాజిక సహాయక కార్యక్రమంలో భాగంగా గతంలో అందజేస్తున్న 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా 50 వేల రూపాయలకు పెంచాలని కోరారు. అలాగే గత ఆరు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలు కాకపోవడం వల్ల అనేక పేద కుటుంబాలు నష్టపోతున్నాయని రాష్ట్రంలో పునరుద్ధరించి అర్హులైన పేద కుటుంబాలకు ప్రయోజనం కలిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

# ఆంజనేయ స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించిన బోయళ్ళ



**సి ఎస్ పురం, పెన్ పవర్ మే 12**

మండల కేంద్రంలోని పామూరు రోడ్ లో ఉన్న అభయ ఆంజనేయస్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి సందర్భంగా టిడిపి నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయళ్ళ నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గోత్రనామాలతో ఆశీర్వదించి దేవస్థానం తరుపున వస్త్రాలతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోకల మాల్యాద్రి కనిగిరి ఏఎంసీ మాజీ డైరెక్టర్ తోట రవి జర్నలిస్టు ఎస్పి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసులు దాడులు

## - 10 మందిని అదుపులోకి..

## రూ.65,500/- నగదు, 8 సెల్ ఫోన్లు స్వాధీనం

**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు మే 12**

ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక పోలీసు బృందాలు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో టాస్క్ ఫోర్స్ సీఐ భీమ నాయక్ ఆధ్వర్యంలో ఎస్సై చెంచయ్య, సిబ్బంది కలసి సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమరాజు పల్లి గ్రామ సమీపంలో కోత ముక్క పేకాట ఆడుతున్న 10 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.65,500/- నగదు 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. జూద క్రీడలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అలాగే, జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి కార్యక్రమాలకు సంబంధించి సమాచారం ఉంటే, వెంటనే డయల్ 112 నంబర్‌కు లేదా పోలీసు వాట్సాప్ నంబర్ 9121102266కు మెసేజ్ ద్వారా తెలియజేయాలని ప్రజలను కోరారు.



# డివి పాలెంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

## ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నప్రసాదాన్ని ప్రారంభించిన డాక్టర్ పి మల్లికార్జున్ రెడ్డి

**పామూరు , పెన్ పవర్ మే 12**

కొత్తపల్లి గ్రామంలో వెలసిన పంచముఖ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ మల్లిఖార్జున్ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. శనివారం వేకువజాము నుండే ఆలయంలో హనుమత్ భక్తుల కోలాహలం నెలకొంది. ఈ సందర్భంగా డా. మల్లిఖార్జున్ రెడ్డి స్వామివారి సన్నిధిలో కూర్చుని ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. లోకకళ్యాణార్థం మరియు గ్రా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ఆయన శాస్త్రోక్తంగా పూజలు జరిపారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని డాక్టర్ మల్లికార్జున రెడ్డి ప్రారంభించారు. స్వయంగా భక్తులకు ప్రసాదాన్ని వడ్డించి, తన సేవా గుణాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమంతుని ఆశీస్సులు అందరిపై ఉండాలని, ఇలాంటి ధార్మిక



కార్యక్రమాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ మల్లిఖార్జున్ రెడ్డి సామాజిక సేవలను మరియు ఆలయ అభివృద్ధి పట్ల ఆయనకున్న అంకితభావాన్ని గుర్తించిన దేవస్థాన కార్యనిర్వాహక



కమిటీ వారు శాలువాలతో కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని జయంతి వేడుకలను దిగ్విజయం చేశారు.

# ఎమ్మెల్యే ఇంటూరిని కలిసిన మండవ మురళీకృష్ణ






**కందుకూరు పెన్ పవర్, మే 12**

స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ని ప్రకాశం జిల్లా కమ్మవారి సేవాసంఘం అధ్యక్షులు, సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ మంగళవారం కందుకూరులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. కమ్మవారి సేవా సంఘం సభ్యులు అలా హనుమంతరావు, రాఘవరావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, మోటుపల్లి వెంకటేశ్వర్లు, ఏపీఈడబ్ల్యుఐడీ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరు రాంబాబు తదితరులు ఉన్నారు.

# నెలకి 3 లక్షలు అమ్మవారికి ఆదాయం సమకూరుస్తున్నాం

## - శ్రీ అంకమ్మ తల్లి షాపింగ్ కాంప్లెక్స్ యజమానుల సంఘం



**కందుకూరు పెన్ పవర్ మే 12**

కందుకూరు శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి షాపులఅద్దె రూపంలో మూడు లక్షల రూపాయల ఆదాయాన్ని సమకూరుస్తున్నామని శ్రీ అంకమ్మ తల్లి షాపింగ్ కాంప్లెక్స్ యజమానుల సంఘం తెలిపారు. మంగళవారం అమ్మవారి ఆలయంలో షాపింగ్ కాంప్లెక్స్ యజమానులు ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశం వారు మాట్లాడుతూ గతంలో తాత్కాలికంగా షాపులు ఏర్పాటు చేసి వారి వద్ద నుంచి అద్దెలు వసూలు చేసుకుని ఆ డబ్బును అమ్మవారికి చెందకుండా వాటిని కొంతమంది ప్రైవేటు వ్యక్తులు స్వాహా చేశారని, నేడు అలా కాకుండా దేవాదాయ శాఖ, మున్సిపాలిటీ అనుమతులతో వేలంపాటలో పాడుకుని దేవాదాయ శాఖ షరతులతో 11 సంవత్సరాలు షాపులు నిర్వహించుకునే విధంగా, సుమారు పది లక్షల సొంత నిధులతో షాపులు నిర్మించుకుని,ఒక్కొక్క షాపు యజమానికి వడ్డీలైతేనేమి, షాపు రెంటల్ అయితేనేమి మొత్తం కలిపి 30 వేల వరకు భారం పడుతుందని, వ్యాపారం ఉన్నా, లేకున్నా అమ్మవారికి ప్రతినెలా తూచా తప్పకుండా అద్దెలు చెల్లిస్తూ అమ్మవారికి ఆదాయం సమకూరుస్తున్నామని వారు తెలిపారు. ఇలా అమ్మవారికి ఆదాయం రావడం కొంతమందికి ఇష్టం లేకపోవడంతో భక్తుల ముసుగులో కోర్టుకు వెళ్లి షాపులను కూల్చివేసి, అమ్మవారికి ఆదాయం కాకుండా చెయ్యాలనే కుట్ర చేస్తున్నారని అన్నారు. మా షాపింగ్ కాంప్లెక్స్ యజమానుల సంఘం వారి ఆధ్వర్యంలో ఎంతవరకైనా తాము పోరాటానికి సిద్ధమని అన్నారు. ఆదాయం రాకుండా చేసి ఆలయం మీద పెత్తనం చేయాలనుకునే వారి ఆటలు సాగవు అని షాపింగ్ కాంప్లెక్స్ యజమానుల సంఘం అన్నారు. ఆలయంలో ఉత్సవాలు జరిగినప్పుడు దేవాదాయ శాఖ వారు పోలీసు వారు చూసుకుంటారని, ప్రైవేటు వ్యక్తులకు ఎటువంటి సంబంధం లేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ కాంప్లెక్స్ యజమానులు పాల్గొన్నారు.

# గుండంచర్ల గ్రామంలో కిషోరి వికాస్ కార్యక్రమం



**పెద్దారవీడు పెన్ పవర్ మే 12**

మండలంలోని గుండంచర్ల అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం కిషోరి వికాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పెద్దారవీడు సెక్టార్ సూపర్వైజర్ ఎం. లక్ష్మీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి మాట్లాడుతూ జీవన నైపుణ్యాల వలన గల కారణాలు జీవన నైపుణ్యాలు అంటే మనము మంచి పనులు చేయడానికి, సరైన నిర్ణయాలు తీసుకోవడానికి మనకి ఉన్న జ్ఞానం మన భావాలు విలువలు నిజ జీవితంలో ఎలా ఉపయోగించుకోవాలో గర్భిణీ స్త్రీలు, చిన్నారులతో చర్చించారు. జీవన నైపుణ్యాలు అంటే మనం మంచి పనులు చేయడానికి ఇందులో కేవలం వినడమే కాకుండా కార్యకలాపాలు చేయడం ద్వారా నేర్చుకుంటారు. దీని ప్రధాన లక్ష్యం మంచి ప్రవర్తన మరియు సరైన నిర్ణయాలు తీసుకునే అలవాటు పెంచడం ఇది కేవలం పాఠాలు చెప్పడం కాదు ఇది కిషోర్లకు జీవితంలో ఉపయోగపడే విదంగా నిర్దించ ఒక శక్తివంతమైన పద్ధతి అని ఆమె అన్నారు. ఆరోగ్యంగా మరియు సురక్షితంగా ఉండడం, మంచి నిర్ణయాలు తీసుకోవడం, ఇతరులతో మంచిగా మెలగడం, సమస్యలను సులభంగా పరిష్కరించుకోవడం, ఆత్మ విశ్వాసం పెరగడం జీవన నైపుణ్యాలు కిశోరులకు బాల్యం నుండి పెద్దవారిగా మార్గదశలో చాలా సహాయపడతాయని ఆమె అన్నారు. మంచి ఆలోచన, భావోద్వేగా నియంత్రణ, ఇతరులను గౌరవించడం, అలాంటి లక్షణాలనుం పెంపొందించుకుంటారని అవగాహన తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ చిన్నారులు, గర్భిణీస్త్రీలు, విద్యార్థులు అంగన్వాడీ టీచర్ వసంత కుమారి, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా హనుమాన్ శోభాయాత్ర





**కందుకూరు పెన్ పవర్, మే 12**

హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలో హనుమాన్ శోభాయాత్ర ఎంతో వైభవంగా జరిగింది. శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయం పక్కన ఉన్న బజరంగీ సర్కిల్ వద్ద నుంచి కందుకూరు ఆర్ఎస్ఎస్ ఖండా సంఘ చాలక్ డాక్టర్ తన్నీరు మల్లికార్జున్ రావు, బజరంగీ సర్కిల్ నిర్వాహకులు కళ్యాణ్ ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా జరిగింది. వందలాది మంది హిందూ బంధువులతో పోస్ట్ ఆఫీస్ సెంటర్, అంబేద్కర్ సర్కిల్, పొట్టి శ్రీరాములు బజారు మీదుగా, గుర్రం వారి పాలెం ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా చాకలిపాలెం హనుమాన్ విగ్రహం వరకు ఈ శోభాయాత్ర సాగింది. మధ్యలో మహనీయుల విగ్రహాలకు ఈ కార్యక్రమంలో కందుకూరు బిజెపి కన్వీనర్ గట్టమనేని హరిబాబు, బిజెపి నాయకులు, హిందూ బంధువులు,యువత ఉత్సాహంగా నాట్యాలు చేస్తూ పాల్గొన్నారు.

# పేద కమ్మ విద్యార్థులకు కమ్మవారి సంఘం అండగా ఉంటుంది -మండవ మురళీకృష్ణ

**కందుకూరు పెన్ పవర్, మే 12**

జిల్లాలో ఆర్థికంగా ఇబ్బందులు పడే పేద కమ్మ విద్యార్థులకు జిల్లా కమ్మవారి సంఘం అండగా ఉంటుందని జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండల మురళీకృష్ణ అన్నారు.పట్టణంలోని లక్ష్మీ తిరుమల ఫంక్షన్ హాల్ లో ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో కందుకూరు ప్రాంత కమ్మ కుటుంబ సభ్యుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ కమ్మ కుటుంబ సభ్యులు ఐక్యతగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తమ సంఘం విద్య, వైద్యం, స్వయం ఉపాధి ,క్రీడలు వంటి విషయాలలో సహాయం అందిస్తున్నామని, గత విద్యా సంవత్సరంలో తమ సంఘం ద్వారా దాదాపు 50 లక్షలు ఫీజులు చెల్లించామని, బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు 40 లాప్టాప్లు అందజేశామని తెలిపారు. ఈ 2026-27 విద్యా సంవత్సరానికి పేద కమ్మ విద్యార్థులకు ఫీజుల నిమిత్తం అప్లికేషన్స్ మే 15 నుండి జూన్ 15 వరకు స్వీకరిస్తున్నామని తెలిపారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో వినూత్నంగా 1కె డోనార్ క్లబ్ ఏర్పాటు చేశామని , ఈ క్లబ్ లో ఇప్పటికే 500 సభ్యులు ఉన్నారు, ఈ సంవత్సరంలో 1000మంది చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నామని చెప్పారు. కందుకూరు ప్రాంతంలో ఆర్థికంగా




ఇబ్బందులు పడే కమ్మ పేద విద్యార్థులకు ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అండగా ఉంటుందని మండవ మురళీకృష్ణ అన్నారు.ఈ సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరు నాగేశ్వరరావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి సత్కరించి జూన్ 28 న ఒంగోలు ఎస్ జి వి ఎస్ ఫంక్షన్ లో జరిగే సమావేశానికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఆలా హనుమంతరావు, 1కె డోనర్స్ క్లబ్ చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర్లు, మందాడి రాఘవరావు, మండవ సుబ్బారావు, గోగినేని శ్రీనివాసరావు, బొడ్డపాటి వెంకట్, చౌదరి, నంబూరి శ్రీరాములు, చెన్నారెడ్డి సుబ్బారావు, పోకూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# దామా మల్లేశ్వరరావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దివి శివరామ్



**కందుకూరు పెన్ పవర్, మే 12**

కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ఈనెల 8వ తేదీన నెల్లూరులో కంటికి ఆపరేషన్ చేయించుకొని కందుకూరు పట్టణంలోని రామానాయుడు నగర్ లో గల ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నాడనే విషయం తెలుసుకున్న కందుకూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం మల్లేశ్వరరావు ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారం రోజులపాటు బయట తిరగకుండా ఇంటి దగ్గరే విశ్రాంతి తీసుకోవాలని , ఇన్ఫెక్షన్ రాకుండా జాగ్రత్త వహించాలని శివరాం సూచించారు. శివరాం వెంట ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , తెలుగుదేశం పార్టీ కార్యకర్తల శిక్షణ శిబిరం మాజీ కో ఆర్డినేటర్ కాకర్ల మల్లికార్జునరావు , కందుకూరు నియోజకవర్గం తెలుగురైతు కమిటీ మీడియా కో ఆర్డినేటర్ దివి శ్రీధర్ బాబు తదితరులు ఉన్నారు.

# ఆర్థిక శక్తిగా మోడీ ప్రభుత్వం

## బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి



**మార్కాపురం పెన్ పవర్ మే12**

సుదీర్ఘ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దేశం తిరోగమనం వైపు వెళ్లగా, మోడీ ప్రభుత్వ హయాంలో దేశం పురోగమనం వైపు శరవేగంగా ఆర్థిక శక్తిగా పయనిస్తుందని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించిన బంగారం కొనుగోలు వాయిదా మరియు ఆయిల్ పొదుపు విధానాన్ని తప్పుపట్టే ముందు కాంగ్రెస్ పార్టీ గతంలో దేశ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఎలా వ్యవహరించిందో కూడా ప్రజలకు తెలియజేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా 2013 ఆగస్టు 30న అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ బంగారం కొనుగోళ్లపై మన ఆసక్తిని తగ్గించుకోవాలని, పెట్రోలియం ఉత్పత్తుల వినియోగాన్ని కూడా తగ్గించాలని అంటూ దేశ ప్రజలకు పిలుపునిచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.కాంగ్రెస్ పాలనలో దేశ ఆర్థిక పరిస్థితి ఎంత బలహీనంగా మారిందో ఆ వ్యాఖ్యలే స్పష్టం చేస్తున్నాయని అన్నారు. మన్మోహన్ హయాంలోనే కాదు ఇందిరాగాంధీ హయాంలో కూడా ఇటువంటి విధానాలను అవలంబించారన్నారు.. ప్రజల అవసరాలను తగ్గించుకోవాలని చెప్పే పరిస్థితికి దేశాన్ని తీసుకెళ్లింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని విమర్శించారు. మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ ఇండియా, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ, స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం, ఇంధన రంగంలో సంస్కరణలు వంటి కీలక నిర్ణయాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. ఏ వస్తువుకైనా కొనుగోలు శక్తి తగ్గినప్పుడు డిమాండ్ తగ్గుతుందనే ఆర్థిక సూత్రాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రధాని మోదీ సూచనలు చేశారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ భారీ స్థాయిలో గోల్డ్ మరియు క్రూడ్ ఆయిల్ దిగుమతులపై ఆధారపడుతున్న నేపథ్యంలో వాటి డిమాండ్ పెరిగితే అంతర్జాతీయ మార్కెట్లో డాలర్ విలువ పెరిగి రూపాయి విలువపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని చెప్పారు. అంతర్జాతీయ వాణిజ్య పరిస్థితులు బలహీనపడితే దేశ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం చూపే ప్రమాదం ఉన్నందున దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రధాని మోదీ బాధ్యతాయుత సూచనలు చేస్తున్నారని అన్నారు. ఈ విషయంలో ప్రజలు కూడా విజ్ఞతతో ఆలోచించాలని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు.

# శీలంవారిపల్లి ఆర్ అండ్ బి రోడ్డు గుంతలమయం

## గుంతల రహదారితో నరకయాతన వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు



**సి ఎస్ పురం, పెన్ పవర్ మే 12**

మండలంలోని కోవిలంపాడు - సి ఎస్ పురం మధ్య గల నేషనల్ హైవేపై ఉన్న కె వి నర్సయ్య జంక్షన్ నుంచి శీలంవారిపల్లి వరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారి పూర్తిగా దెబ్బతిని వాహనదారులకు చుక్కలు చూపిస్తోంది. ఈ రోడ్డుపై కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ 2 విద్యార్థులు, శీలంవారిపల్లి, ఆనికాళ్లపల్లి, నల్లమడుగుల, ఉప్పలపాడు, పీర్లమోటు, పందిళ్లపల్లి, గుంత చెన్నంపల్లి తదితర గ్రామాలకు ఇదే ప్రధాన రహదారి కావడంతో ప్రతిరోజూ వందలాది మంది ఈ మార్గంలో ప్రయాణిస్తున్నారు. అయితే రహదారి అంతటా భారీ గుంతలు ఏర్పడి తారు ఊడిపోవడంతో రాళ్లు బయటపడిపోయి ప్రయాణం ప్రమాదకరంగా మారింది.ప్రత్యేకించి ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతలను తప్పించుకునే క్రమంలో వాహనాలు అదుపుతప్పి పలువురు కిందపడుతూ గాయాలపాలవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇటీవల జరిగిన చిన్నపాటి ప్రమాదాల్లో కొందరికి చేతులు, కాళ్లకు గాయాలైనట్లు సమాచారం. వివిధ పనుల నిమిత్తం సి ఎస్ పురం మరియు పామూరు వెళ్ళుటకు విద్యార్థులు,అధ్యాపకులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు రోజూ ప్రయాణిస్తుంటారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు స్పష్టంగా కనిపించక పోవడంతో వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిపై ప్రయాణించడం కష్టంగా మారిందని పలు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆర్ అండ్ బి శాఖ అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని వివిధ గ్రామ ప్రజలు , వాహనదారులు కోరుతున్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై కలెక్టర్ కఠిన ఆదేశాలు

### వార్డు మ్యాపింగ్, ఈ-కేవైసీ, కౌశలం పరీక్షల పురోగతిపై జూమ్ సమీక్ష



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 12 :** జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల అమ లును మరింత వేగవంతం చేసి, ప్రజలకు ప్రత్యక్ష ఫలితాలు అందేలా అధికారులు సమన్వయం తో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. మంగళవారం తన ఛాంబర్ నుంచి నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్‌లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి పలు అంశాల పురోగతిని పరిశీలించారు. ఎన్నికల వా ర్డుల మ్యాపింగ్, మనమిత్ర శిక్షణలు, యూని ఫైడ్ ఫ్యామిలీ సర్వేలో మిస్సింగ్ వివరాల నమో దు, మత్స్యకార లబ్ధిదారుల ఈ-కేవైసీ ప్రక్రియల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల్లో ప్రభుత్వంపై సానుకూల భావన పెంపొందించేలా అధికారులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచే యాలని చెప్పారు. స్వర్ణ గ్రామం--స్వర్ణ వార్డు సేవలను విస్తరించడంతో పాటు పీ4--బంగారు కుటుంబాల అనుసంధానం, కౌశలం పరీక్షలు, ఉద్యోగ మేళాల నిర్వహణ, ఆధార్ ప్రత్యేక శిబిరాల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆదేశించారు. ఉద్యోగుల హాజరు పర్యవేక్షణ, ఏపీ సేవా సేవలు, ఫీల్డ్ పెండెన్సీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొ న్నారు. పౌరుల ఈ-కేవైసీ ప్రక్రియను లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని స్పష్టం చేసిన కలెక్టర్, గాజువాకలో ఎన్నికల వార్డుల మ్యాపిం గ్ పెండింగ్ అధికంగా ఉండటంపై సంబంధిత జోనల్ కమిషనర్‌కు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. మనమిత్ర వాట్సాప్ లాగిన్లు పెరిగేలా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. స్వర్ణ గ్రామం--స్వర్ణ వార్డు సేవలపై కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించాలని, కౌశలం కార్యక్రమం కింద సుమారు 90 వేల మందికి పరీక్షలు నిర్వహించేందుకు కార్యాచర ణ సిద్ధం చేయాలని తెలిపారు. దిగువస్థాయిలో కార్యక్రమాల అమలుపై పర్యవేక్షణ పెంచి అధి కారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టాలని ఆదేశించారు. సెన్సస్ ప్రక్రియతో పాటు ఇతర ప్రభుత్వ కార్యక్రమాలను సమన్వయంతో అమ లు చేయాలని పేర్కొన్న కలెక్టర్, స్వర్ణ గ్రామం-- స్వర్ణ వార్డు సచివాలయాలకు నేమ్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. సచివాల యాల తనిఖీలకు వెళ్లే అధికారులు ముందుగా సమాచారం ఇవ్వాలని కాన్ఫరెన్స్‌లో స్పష్టం చేశారు. సేవలపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా స్వర్ణ గ్రామ-- స్వర్ణ వార్డు అధికారి పూర్ణిమాదేవి, జీవీఎంసీ అదనపు కమిషనర్ సత్యవేణి, డీడీవో ఉషా రాణి, జడ్పీ సీఈవో నారాయణమూర్తి పాల్గొ న్నారు. వర్చువల్ విధానంలో జోనల్ కమిషన ర్లు, ఎంపీడీవోలు హాజరయ్యారు.

## భక్తిశ్రద్ధలతో హనుమజ్జయంతి





**పొన్నలూరు పెన్ పవర్ మే 12**

మండలంలోని ముండ్లమూరి వారి పాలెం గ్రామంలో శ్రీ కోదండ రామాలయం ఎదుట ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహం వద్ద హనుమత్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు సీతారామస్వామి స్వామివారికి అభిషేకం, సింధూరం పూజ, తమలపాకుల పూజ, అష్టోత్తరం నిర్వహించారు. స్వామివారిని కనుల పండుగ అలంకరించారు. డాక్టర్ చక్కా వెంకట కేశవరావు కుటుంబ సభ్యులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు. కనిగిరి రోడ్డు నందు ముండ్లమూరి పాలెం అడ్డ రోడ్డు వద్ద అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద మండా మల్లికార్జున ఆధ్వర్యంలో వైభవంగా హనుమద్ జయంతి వేడుకలు నిర్వహించారు. టిటిడి వేద పండితులు సీతారామస్వామి స్వామివారికి విశేష పూజలు హోమాలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వినియోగం జరిగింది. అదేవిధంగా చెరుకూరు గ్రామంలో వీర ప్రతాప్ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద మోదడుగు వంశస్థుల వారి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పొన్నలూరు మండలం నాగిరెడ్డి పాలెం వద్ద శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి అన్నప్రసాద్ వినియోగం చేశారు. మండలంలో వివిధ చోట్ల హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

## రైతు బజార్లో అధ్వానంగా టాయిలెట్స్

### -పట్టించుకోని అధికారులు





**కందుకూరు పెన్ పవర్, మే 12**


కందుకూరు రైతు బజార్‌లో టాయిలెట్స్ నిర్వహణ అధ్వా నంగా తయారై మహిళలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొం టున్నారు. ఈ దేశానికి స్వతంత్రం వచ్చి దాదాపు 8 దశాబ్దాలు పూర్తి కావస్తున్నది. కానీ కందుకూరు నడిఒడ్డున ఉన్న రైతుబజారు లో మహిళలు మలమూత్రాలకు వెళ్ళడానికి ఎన్నో ఇబ్బందులు పడాల్సిన దుస్థితి. గత రెండు నెలలు నుండి టాయిలెట్స్ తాళాలు వేసి ఉన్నాయి. ఇదేంటని బాధ్యులను అడిగితే, బయట మున్సిపల్ టాయిలెట్స్ ఉన్నాయి, అక్కడ డబ్బు చెల్లించి వెళ్ళండని చెబుతు న్నారు. ఎన్ని సార్లు వెళితే అన్ని రూ. 10 కట్టాలి. ఇంతకంటే దౌర్భాగ్యం ఇంకొక్కటి ఉంటుందా? మార్కెట్ అంటే ఎప్పటినుండో ఉంది... ఇంకా చాలా కాలం ఉంటుంది, అటువంటి చోట సమస్య ఉన్నప్పుడు త్వరతగతిన రిపేర్ చేయించాలి. ప్రతీ నెల అద్దె రూపంలో డబ్బులు వస్తుంటాయి, అందులో కొంత భాగం వీటి మైంటెనెన్సు కోసం ఉపయోగిస్తే సరిపోతుంది. ఈ ఆధునిక సమాజం లో ఇంకా ఈ అనాగరిక పరిస్థితి ఏమిటి? ప్రతినెలా 5 వ తేదికి ఎవరైనా అద్దె ఇవ్వలేకపోతే, ముసలివాళ్లు అని కూడా చూడకుండా పైపెచ్చు మహిళలు అని కూడా చూడకుండా పరుష పదజాలంతో దూషించే అధికారులు, గత రెండు నెలలు నుండి నిద్ర పోతున్నారా? అని మహిళలు మండిపడుతున్నారు. దయచేసి ఉన్నతధికారులు స్పందించి ఈ సమస్య ను త్వరితగతిన సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## కాపు తెంబూరు లో భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు



**టెక్కలి, పెన్ పవర్ మే 12 :** నందిగాం మండలం కాపు తెంబూరు గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం హనుమంతునికి గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం బైక్ ర్యాలీ చేసి, మధ్యాహ్నం గ్రామం మొత్తం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే గ్రామంలో పెద్దలకు, మహిళలకు, యువతకు హనుమాన్ చాలీసా బుక్స్ పంపిణీ చేశారు. దివంగత మాజీ జడ్పిటిసి పోలాకి ఈశ్వరరావు భార్య భానుమతి ఈ కార్యక్రమంలో భాగంగా ఆంజనేయ స్వామి ఆలయానికి 20 సెంట్లు భూమి దానం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుల ఆమెకు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొల్లి హరిబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హనుమాన్ పర్వదినం- భారీ అన్న సంతర్పణ...!



**కొయ్యూరు, పెన్ పవర్ మే 12:** హనుమాన్ జయంతి పర్వదినం పురస్కరించుకొని కొయ్యూరు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు భారీ అన్న సమారాధనా నిర్వహించారు. మంగళవారం కొయ్యూరులో ఆంజనేయ స్వామిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే సకల భయాలు తొలగి కార్యసిద్ధి కలుగుతుందని,ధైర్యం ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జిసిసి చైర్మన్ ఎం వివి ప్రసాద్ అన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని భక్తులను ఆయన కోరారు. భక్తి సేవాభావంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం స్థానికంగా విశేష ఆదరణ పొందింది. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ... హనుమాన్ జయంతి వంటి పవిత్ర సందర్భాల్లో భక్తులకు సేవ చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు సమాజసేవే పరమోన్నత ధర్మమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అనిశెట్టి చిరంజీవి, మేడి బోయిన చక్కరరావు (చిన్న) ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. హనుమాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంజనేయస్వామి అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ప్రసాద్ ఆకాంక్షించారు.

## హనుమాన్ ఆలయాల్లో ఎమ్మెల్యే ఇంటూరి పూజలు





**వలేటివారిపాలెం, పెన్ పవర్ మే 12**

హనుమాన్ జయంతి సందర్భంగా, వలేటివారిపాలెం మండలం లోని హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. పోలినేనివారిపాలెం, వలేటివారిపాలెం గ్రామాల వద్ద జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయకులతో కలిసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులతో కొద్దిసేపు మాట్లాడారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు కాకుమాని హర్ష, వలేట మధు, కామినేని అశోక్, కాకుమాని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం...!

### మహిళలకు అవగాహన కల్పిస్తున్న సిడిపిఓ దేవమని



**కొయ్యూరు, పెన్ పవర్ మే 12:** బాల్య వివాహాలు చేసుకోవడం చట్టరీత్యా నేరమని కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఓ ఎల్ దేవమణి అన్నారు. మంగళవారం
కిశోరి వికాసం 2026
వేసవి సెలవుల శిక్షణా కార్యక్రమాలు లో భాగంగా ఐసిడి యస్ ప్రాజెక్టు, కొయ్యూరు


సిడిపిఓ దేవమణి ఆధ్వర్యంలో శరభన్నపాలెం సెక్టార్ వెలగలపాలెం అంగన్వాడీ కేంద్రం లో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ప్రస్తుత రోజుల్లో గ్రామం, పాఠశాల, సమాజం లో పిల్లలు ఎదుర్కొనే సాముహిక అవసరాలు , సవాళ్లు అర్థం చేసుకోవడం గూర్చి అవగాహన కల్పించారు. ముఖ్యంగా 11 నుండి 18 ఏళ్ల మధ్య వయస్సు గల బాల,బాలికలలో శారీరక మార్పులు, ఆరోగ్యం, చట్టపరమైన హక్కులు, భద్రతపై అవగాహన కల్పించడం,

బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడం, వారి హక్కుల పట్ల అవగాహన కల్పించడం నాయకత్వ లక్షణాలను పెంపొందించడం,
?రక్తహీనత నివారణ, పోషకాహారం ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశు భ్రత, బాల్య వివాహాల నివారణ వాటి వల్ల కలిగే నష్టాలు గూర్చి సిడిపిఓ వివరించారు.

ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, బిపిసి, హెల్త్ అసిస్టెంట్, ఎ యన్ యం, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోవిలంపాడు నేషనల్ హైవేపై చీకట్లు

### అలంకారానికే పరిమితమైన లైట్లు
### లైట్లు వెలగక ప్రజలు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు



**సి ఎస్ పురం, పెన్ పవర్ మే 12**

మండలంలోని కోవిలంపాడు నేషనల్ హైవే రోడ్డుపై ఏర్పాటు చేసిన విద్యుత్ లైట్లు వెలగకపోవడంతో వాహనదారులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో చీకటి కారణంగా వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొందని తెలిపారు. రోడ్డు నిర్మాణం జరిగినప్పటి నుంచి పలుమార్లు వాహనాలు ఢీకొని బర్రెలు, గేదెలు మృతి చెందిన ఘటనలు చోటుచేసుకున్నాయని, రాత్రివేళల్లో పూర్తిగా చీకటి అలుముకోవడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని, నేషనల్ హైవే అధికారులు స్పందించి వెంటనే లైట్ల మరమ్మతులు చేపట్టి రాత్రివేళల్లో వెలిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## చిల్లపేట పోలమ్మతల్లి జాతరలో సందడి చేసిన సిరమ్మ



**బిమిలి, పెన్ పవర్, మే 12 :**భీమిలి నియోజకవర్గంలోని చిల్లపేట గ్రామం, జివిఎంసీ 2వ వార్డులో ఘనంగా నిర్వహించిన శ్రీ పోలమ్మతల్లి పండుగ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు విజ యనగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె సిరమ్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. హరి కిరణ్, భాస్క ర్ రెడ్డి, జి. వెంకట రెడ్డి ఆహ్వానం మేరకు కార్యక్ర మానికి విచ్చేసిన సిరమ్మ, పోలమ్మతల్లి అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారో గ్యాలు, సుఖశాంతులు కలగాలని అమ్మవారిని ప్రార్థిం చారు. అనంతరం గ్రామ ప్రజలు, మహిళలు, యువతతో ఆప్యాయంగా మమేకమైన సిరమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె రాకతో జాతర ప్రాంగణం సందడిగా మారగా, స్థానికులు ఉత్సాహంగా స్వాగతం పలికారు.

ఈ మహోత్సవంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామ పెద్దలు మరి యు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సొంతగడ్డపై బంగ్లాదేశ్ పులే... తొలి టెస్టులో పాకిస్థాన్ ఘోర పరాజయం

- తొలి టెస్టులో పాకిస్థాన్‌పై 104 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ విజయం
- ఐదు వికెట్లతో చెలరేగిన బంగ్లా పేసర్ నహీద్ రాణా
- పాక్‌పై బంగ్లాదేశ్‌కు ఇది వరుసగా మూడో టెస్టు గెలుపు
- 268 పరుగుల లక్ష్య ఛేదనలో 163 పరుగులకే కుప్పకూలిన పాకిస్థాన్
- అరంగేట్ర బ్యాటర్ అబ్దుల్లా ఫజల్ పోరాటం వృథా



**హైదరాబాద్ పెన్ పవర్:** బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు సొంతగడ్డపై పులి అని నిరూపించుకుంది. మీర్‌పూర్ వేదికగా జరిగిన తొలి టెస్టులో 104 పరుగుల తేడాతో పాకిస్థాన్‌పై చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. యువ పేసర్ నహీద్ రాణా అద్భుతమైన బౌలింగ్‌తో ఐదు వికెట్లు పడగొట్టి బంగ్లా గెలుపులో కీలక పాత్ర పోషించాడు. పాకిస్థాన్‌పై బంగ్లాదేశ్‌కు ఇది వరుసగా మూడో టెస్టు విజయం కాగా, స్వదేశంలో తొలి గెలుపు కావడం విశేషం. ఈ విజయంతో బంగ్లాదేశ్ సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది.

268 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్, చివరి రోజు ఆట ముగిసే సమయానికి 163 పరుగులకే కుప్పకూలింది. ఐదో రోజు ఆట చివరి సెషన్‌లోకి ప్రవేశించేసరికి మ్యాచ్ ఉత్కంఠగా మారింది. పాకిస్థాన్ విజయానికి 152 పరుగులు అవసరం కాగా, చేతిలో ఏడు వికెట్లు ఉన్నాయి. ఈ దశలో అరంగేట్ర ఆటగాడు అబ్దుల్లా ఫజల్ (66) అద్భుతమైన పోరాట పటిమ కనబరిచాడు. సల్మాన్ అలీ అఘాతో కలిసి నాలుగో వికెట్‌కు 48 పరుగులు జోడించి పాక్ శిబిరంలో ఆశలు రేపాడు. అయితే, టీ విరామం తర్వాత స్పిన్నర్ తైజుల్ ఇస్లాం ఈ జోడీని విడదీశాడు. ఫజల్‌ను ఎల్బీడబ్ల్యూగా ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఫజల్ ఔటైన వెంటనే పాక్ బ్యాటింగ్ ఆర్డర్ పేకమేడలా కూలింది. మరో ఎండ్‌లో పేసర్ నహీద్ రాణా నిప్పులు చెరిగే బంతులతో విజృంభించాడు. సాద్ షకీల్, మహమ్మద్ రిజ్వాన్, నోమాన్ అలీ, షాహీన్ అఫ్రిది వికెట్లను వరుసగా పడగొట్టి పాక్ పతనాన్ని శాసించాడు. ముఖ్యంగా, రిజ్వాన్‌ను క్లీన్ బౌల్డ్ చేసిన తీరు మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది.

అంతకుముందు, బంగ్లాదేశ్ తమ రెండో ఇన్నింగ్స్‌లో కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ షాంటో (87) కీలక ఇన్నింగ్స్ ఆడటంతో 240/9 వద్ద డిక్లేర్ చేసి పాకిస్థాన్‌కు సవాలు విసిరే లక్ష్యాన్ని నిర్దేశించింది. పాక్ తరఫున అరంగేట్రంలోనే రెండు ఇన్నింగ్స్‌లలోనూ హాఫ్ సెంచరీలు చేసిన ఆరో బ్యాటర్‌గా అబ్దుల్లా ఫజల్ రికార్డు సృష్టించినా, జట్టును గెలిపించలేకపోయాడు.

**సంక్షిప్త స్కోర్లు:**

బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్: 413

రెండో ఇన్నింగ్స్: 240/9 డిక్లేర్డ్ (నజ్ముల్ హొస్సేన్ షాంటో 87, మోమినుల్ హక్ 56; హసన్ అలీ 3-52).

**పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్: 386**

రెండో ఇన్నింగ్స్: 163 (అబ్దుల్లా ఫజల్ 66; నహీద్ రానా 5-40).

# ఆ సెంచరీ తర్వాత నాకంటే అతడే అర్హుడు అనిపించింది: సంజూ శాంసన్

- భారత జట్టులో స్థానం కోసం ఉన్న పోటీపై సంజూ శాంసన్ ఆసక్తికర వ్యాఖ్యలు
- తన స్థానం కోసం ఇషాన్ కిషన్ వస్తున్నాడని ముందే గ్రహించానన్న సంజూ
- తిరువనంతపురంలో ఇషాన్ సెంచరీ తర్వాత తనకంటే అతడే జట్టులో కరెక్ట్ అనుకున్నానని వెల్లడి
- గత రెండేళ్లుగా జట్టుకు దూరమైన ఇషాన్, కష్టపడి తిరిగి జట్టులోకి వచ్చాడని ప్రశంస



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ జట్టులో చోటు దక్కించుకోవడం ఎంత కష్టమో, దాన్ని నిలబెట్టుకోవడం అంతకంటే కష్టమని అంటుంటారు. ముఖ్యంగా టీ20 ఫార్మాట్‌లో పోటీ తీవ్రస్థాయిలో ఉంది. ఈ పోటీపై టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ తాజాగా కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తన సహచరుడు ఇషాన్ కిషన్ నుంచి ఎదురైన పోటీ గురించి మనసు విప్పి మాట్లాడాడు. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణించి జట్టులోకి తిరిగి వచ్చిన ఇషాన్ కిషన్, తన స్థానం కోసం వస్తున్నాడని తాను ముందే గ్రహించానని సంజూ అంగీకరించాడు.ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీ సమయంలో చోటుచేసుకున్న పరిణామాలను సంజూ గుర్తుచేసుకున్నాడు. ఆ టోర్నమెంట్‌లో ఇషాన్ కిషన్ అనూహ్యంగా జట్టులోకి పునరాగమనం చేయగా, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు విశ్రాంతినిచ్చారు. టోర్నీ ఆరంభంలో ఫామ్ లేమితో ఇబ్బంది పడిన సంజూ శాంసన్‌ను మధ్యలో కొన్ని మ్యాచ్‌లకు పక్కనపెట్టారు. అతని స్థానంలో అభిషేక్ శర్మతో కలిసి ఇషాన్ కిషన్ ఓపెనింగ్ చేశాడు.ఈ పోటీపై ఒక పాడ్‌కాస్ట్‌లో సంజూ శాంసన్ మాట్లాడుతూ... "నిజం చెప్పాలంటే, ఇషాన్ కిషన్ ఎక్కడి నుంచో జట్టులోకి దూసుకొచ్చాడు. ముస్తాక్ అలీ ట్రోఫీలో అద్భుతంగా ఆడాడు. తన జట్టు ఝార్ఖండ్‌కు ఛాంపియన్‌షిప్ అందించాడు. అతని కథ కూడా గొప్పది. గత రెండేళ్లుగా జట్టుకు దూరమైన అతను, దేశవాళీ క్రికెట్‌లో తీవ్రంగా శ్రమించి తిరిగి తన మార్గాన్ని సుగమం చేసుకున్నాడు. అతను పరుగులు చేయడం ప్రారంభించినప్పుడే, నా స్థానం కోసం వస్తున్నాడని నాకు అనిపించింది. ఈ విషయాన్ని నేను కెమెరా ముందు ఒప్పుకుంటున్నాను" అని తెలిపాడు.ముఖ్యంగా ప్రపంచకప్‌కు ముందు తిరువనంతపురంలో ఇషాన్ సెంచరీ సాధించినప్పుడు తన ఆలోచనలు ఎలా ఉన్నాయో సంజూ వివరించాడు. "ఆ సెంచరీ తర్వాత, 'సంజూ, ఇప్పుడు ఈ స్థానాన్ని అతనికి వదిలేయ్ బాస్. నీకంటే అతడే ఎక్కువ అర్హుడు' అని నాకు నేనే చెప్పుకున్నాను. నీకు అవకాశాలు వచ్చినా పరుగులు చేయలేదు, కానీ అద్భుతమైన ఫామ్‌లో ఉన్న ఒక ఆటగాడు సిద్ధంగా ఉన్నాడు అనిపించింది. అతను ప్రతిదీ సరిగ్గానే చేసి జట్టులోకి వచ్చాడు" అని సంజూ పేర్కొన్నాడు.అయితే, ఈ ఆరోగ్యకరమైన పోటీ భారత జట్టుకు మేలు చేసింది. న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ ముగ్గురూ అర్ధ సెంచరీలతో చెలరేగి, భారత్‌కు మూడోసారి టీ20 ప్రపంచకప్ అందించడంలో కీలక పాత్ర పోషించారు.

# టీమిండియా పునరాగమనంపై భువనేశ్వర్ కుమార్ ఏమన్నాడంటే..!



**హైదరాబాద్ పెన్ పవర్:** సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ జాతీయ జట్టులోకి తన పునరాగమనంపై వస్తున్న చర్చలకు తెరదించాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) తరఫున అద్భుతంగా రాణిస్తున్నప్పటికీ, తాను మళ్లీ భారత జట్టులోకి రావడం గురించి ఆలోచించడం లేదని స్పష్టం చేశాడు. గతంలో ఎదురైన నిరాశల కారణంగా దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకోవడం మానేశానని అన్నాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 21 వికెట్లు పడగొట్టి ఆర్‌సీబీ విజయావకాశాల్లో కీలక పాత్ర పోషిస్తున్న 36 ఏళ్ల భువనేశ్వర్‌ను తిరిగి జాతీయ జట్టులోకి తీసుకోవాలని పలువురు మాజీ క్రికెటర్లు, క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆర్‌సీబీ విడుదల చేసిన ఓ వీడియోలో భువీ మాట్లాడుతూ.. "నేను టీమిండియా కమ్‌బ్యాక్ గురించి ఆలోచించడం లేదు. దీర్ఘకాలిక లక్ష్యాలు పెట్టుకోవడం ఎప్పుడో మానేశాను. ఎందుకంటే అలా చేసినప్పుడల్లా అది నాకు కలిసి రాలేదు" అని తెలిపాడు. తన సుదీర్ఘ కెరీర్‌ను గుర్తుచేసుకుంటూ.. "నాకు సహజంగానే బంతిని స్వింగ్ చేసే నైపుణ్యం ఉంది. అది దేవుడిచ్చిన వరం. నేను ఎప్పుడూ ఎక్స్‌ప్రెస్ బౌలర్‌ను కాదు. వేగంగా బౌలింగ్ చేయకపోవడం వల్ల త్వరగా అలసిపోను. బహుశా అదే నా కెరీర్‌కు మేలు చేసి ఉండవచ్చు" అని వివరించాడు. టీ20 ఫార్మాట్‌లో తన బౌలింగ్ వ్యూహాల


గురించి మాట్లాడుతూ.. "పవర్‌ప్లేలో బంతి స్వింగ్ అయితే వికెట్ల కోసం ప్రయత్నిస్తా. డెత్ ఓవర్లలో ఆత్మవిశ్వాసంతో బంతులు వేయడం ముఖ్యం. ఏ దశలోనైనా సింపుల్‌గా ఆలోచించడమే నా మంత్రం" అని చెప్పాడు. ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్ ఆడకపోవడం వల్ల ఐపీఎల్ తర్వాత తగినంత విశ్రాంతి దొరుకుతోందని, ఇది తన పనిభారాన్ని తగ్గించడంలో సహాయపడుతోందని భువనేశ్వర్ పేర్కొన్నాడు.

# వయసు 43.. ప్రపంచంలోనే అత్యంత అందమైన నటి ఈమె!



ఖుషీ కపూర్ స్టైలిష్ క్రోచెటెడ్ కో-ఆర్డ్ దుస్తులతో తల తిప్పింది





రూహీ సింగ్ బోల్డ్ న్యూ గ్లామ్ షూట్‌లో వేడిని పెంచింది

అందం అంటే కేవలం యవ్వనంలో ఉండే మెరుపు మాత్రమే కాదు... వయసుతో పాటు వచ్చే పరిణతి అని నిరూపిస్తోంది హాలీవుడ్ స్టార్ నటి అన్నే హాత్వే. 40 ప్లస్ వయసులోనూ తన అద్భుతమైన రూపంతో అంతకు మించిన నటనతో ప్రేక్షకులను కవ్విస్తున్న ఈ బ్యూటీ తాజాగా మరో అరుదైన గౌరవాన్ని దక్కించుకుంది. ప్రముఖ అంతర్జాతీయ పత్రిక -పీపుల్- మ్యాగజైన్ తమ 2026 మే నెల కవర్ పేజీ ఎడిషన్‌లో అన్నే హాత్వేను ప్రపంచంలోనే అత్యంత అందమైన మహిళగా ప్రకటించింది. ఇద్దరు పిల్లలకు తల్లి అయినా.. 43 ఏళ్ల వయసులో అన్నే చూపిస్తున్న ఫిట్‌నెస్, గ్లామర్ చూసి సినీ ప్రపంచం ముక్కున వేలేసుకుంటోంది.ఇటీవల విడుదలైన ఫ్యాషన్ ఫిల్మ్ -ది డెవిల్ వేర్స్ ప్రాడా 2-లో అన్నా పోషించిన -ఆండీ- పాత్రకు ప్రేక్షకుల నుండి విశేష స్పందన లభిస్తోంది. మే 1న థియేటర్లలోకి వచ్చిన ఈ సీక్వెల్ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధిస్తోంది. కేవలం అందగత్తెగానే కాకుండా.. ప్రపంచంలోనే అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణులలో ఒకరిగా అన్నే హాత్వే గుర్తింపు పొందింది. ఆమె నటించిన చిత్రాలు ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు 6.8 బిలియన్ డాలర్లకు పైగా వసూలు చేయడం తనకు ఉన్న స్టార్‌డమ్‌కు నిదర్శనం. అకాడమీ అవార్డు (ఆస్కార్), గోల్డెన్ గ్లోబ్, ప్రైమ్ టైమ్ ఎమ్మీ వంటి ప్రతిష్టాత్మక పురస్కారాలు తన ప్రతిభకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి.న్యూయార్క్ నగరంలో జన్మించిన అన్నే హాత్వే నేపథ్యం కూడా ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. ఐరిష్, ఇంగ్లీష్, జర్మన్, ఫ్రెంచ్ వంశాలకు చెందిన ఈ నటి ఒక న్యాయవాది, మాజీ నటి దంపతులకు జన్మించింది. విశేషమేమిటంటే గొప్ప ఆంగ్ల కవి విలియం షేక్‌స్పియర్ భార్య పేరు మీదుగానే -అన్నే- అని పేరు పెట్టారు. కళాకారుల కుటుంబం నుండి వచ్చిన ఈ బ్యూటీ చిన్నతనం నుండే నటనపై మక్కువ పెంచుకుని నేడు ప్రపంచ స్థాయి నటిగా ఎదిగింది. తన అందంతోనే కాకుండా మేధస్సుతోనూ అన్నే లక్షలాది మంది అభిమానులను సంపాదించుకుంది.వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే.. అన్నే హాత్వే 2012లో నటుడు-వ్యాపారవేత్త ఆడమ్ షుల్‌మన్‌ను వివాహం చేసుకుంది. వీరి వివాహం సాంప్రదాయ యూదు పద్ధతిలో అత్యంత వైభవంగా జరిగింది. వీరికి జోనాథన్, జాక్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. వృత్తిపరంగా ఎంత బిజీగా ఉన్నా.. తన కుటుంబానికి, పిల్లల పెంపకానికి ఆమె అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. దక్షిణ కాలిఫోర్నియాలో ఒక అందమైన విల్లాతో పాటు న్యూయార్క్‌లో విలాసవంతమైన పటటంట్‌హౌస్‌ను కలిగి ఉన్న ఈ జంట హాలీవుడ్‌లో ఒక ఆదర్శవంతమైన జంటగా పేరు తెచ్చుకుంది.వయసు పెరిగే కొద్దీ నటీమణుల క్రేజ్ తగ్గుతుందనే పాత చింతకాయ.. సిద్ధాంతాలను అన్నే హాత్వే పటాపంచలు చేస్తోంది. 43 ఏళ్ల వయసులోనూ ప్రపంచంలోనే అత్యంత అందగత్తెగా నిలవడం వెనుక తన క్రమశిక్షణ, జీవనశైలి దాగి ఉన్నాయి. భారతీయులు లేదా పాకిస్థానీలు కాని ఈ విదేశీ వనిత, తన గ్లోబల్ అప్పీల్‌తో ఖండాతరాలను దాటి అందరినీ ఆకట్టుకుంటోంది. నటిగా, తల్లిగా, ఒక గ్లోబల్ ఐకాన్‌గా అన్నే హాత్వే ప్రయాణం నేటి తరం యువతులకు ఒక గొప్ప స్ఫూర్తి అని చెప్పడంలో సందేహం లేదు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com